

### గణతంత్ర వేడుకలకు

# సర్వం సిద్ధం

**ఢిల్లీలో భారీగా భద్రతా ఏర్పాట్లు**

న్యూఢిల్లీ, : శుక్రవారం 75వ గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధమైంది. న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో రిపబ్లిక్ డే పరేడ్ జరగనుంది. పరేడ్ లో సాయుధ బలగాలకు చెందిన 3 శాఖల బృందాలు చేసే కవాతు, ఆయుధాలు, సైనిక పరికరాల ప్రదర్శనలు, మోటార్ సైకిల్ విన్యాసాలు నిర్వహించనున్నారు. ఉదయం 10:30 గంటలకు విజయ్ చౌక్ నుంచి కర్తవ్య పథ్ వరకూ పరేడ్ సాగనుంది. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ను ఆహ్వానించారు. 72 వేల మంది పరేడ్ తిలకించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. 42 వేల సీట్లను సాధారణ పౌరులకు కేటాయించారు. ఈ ఏడాది 'వీక్షిత్ భారత్', 'భారత్ లోక్ తంత్రకి మాతృక' థీమ్ గా ప్రకటించారు. ఇది ప్రజాస్వామ్యాన్ని పెంపొందించే దిశగా భారత దేశ పాత్రను నొక్కి చెబుతోంది. మరోవైపు, వేడుకల కోసం భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఢిల్లీలోని 11 జోన్లలో 11 మంది డీసీపీలు, 8 వేల మంది పోలీసులు పహారా కాస్తున్నారు. ఏటా గణతంత్ర వేడుకులకు భారీగా భద్రతా ఏర్పాట్లు చేయనున్నారు. రైల్వే స్టేషన్లు, ఎయిర్‌పోర్టులు కూడళ్లలో తనిఖీలు ముమ్మరం చేశారు.



### ఓటర్లపై ఒత్తిడి తెచ్చే వారిపై

# కఠిన చర్యలు

2వ పేజీలో...

**పాడి కౌశిక్ రెడ్డిపై చర్య తీసుకోవాల్సిందే జాతీయ ఓటరు దినోత్సవంలో గవర్నర్ తమిళసై**

హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 25: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి తీరుపై రాష్ట్ర గవర్నర్ తమిళి సై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓటర్లను ఉద్దేశించి పాడికౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఓటర్స్ డే సందర్భంగా గవర్నర్ ప్రస్తావించారు. ఓటు వెయ్యకపోతే కుటుంబంతో ఆత్మహత్య చేసుకుంటానన్న పాడి కౌశిక్ వ్యాఖ్యలపై మండిపడ్డ గవర్నర్.. అలాంటి వాళ్లపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించారు.



### ఫిబ్రవరి నెలలో మంత్రులు

# అయోధ్యకు వెళ్లకూడదు

## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

న్యూఢిల్లీ : కేంద్ర మంత్రులు ఎవరూ కూడా అయోధ్య రామాలయ దర్శనానికి వెళ్లకూడదని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. ఇటీవలే ప్రాణప్రతిష్ట జరిగిన రామాలయానికి భారీ సంఖ్యలో భక్తులు, యాత్రికులు తరలివ స్తున్నారు.దీనితో రద్దీని నియంత్రించేందు కు చర్యలు తీసుకోవల్సిన అవసరం ఉందని అయోధ్య స్థానిక అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో తమ మంత్రివర్గ సహచరులకు ప్రధాని నుంచి సంబంధిత విషయంలో సూచనలు వెలువడ్డాయి.మంత్రులు తమ విఐపి, వివిఐపి హోదాలలో రద్దీ దశలో అయోధ్యకు వెళ్లితే తలెత్తే పరిస్థితిని దృష్టిలోతీసుకుని ప్రధాని మోడీ నుంచి ఈ విషయంలో ఆదేశాలు వెలువడినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

2వ పేజీలో...

### పట్టభద్ర ఓటర్ల నమోదుపై

# గురి

**శ్రేణులకు సిఎం రేవంత్ దిశానిర్దేశం**



హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 25: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పార్టీలన్నీ సమాయత్తమవు తున్నాయి. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి తన పార్టీ కార్యకర్తలను అప్రమత్తం చేశారు. తన సందేశాన్ని వారికి అందించారు. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాలకు చెందిన మంత్రులు,కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు, శాసన సభ ఎన్నికల్లో పోటీ చేసిన పార్టీ అభ్యర్థులు, జిల్లా పార్టీ అధ్యక్షులకు రేవంత్ నోట్ పంపారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్ శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గంలో నూతన ఓటర్ల నమోదు గడువు ఫిబ్రవరి 6న ముగుస్తున్నందున కొత్త ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టాలని రేవంత్ సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించే బాధ్యత మీరు తీసుకోవాలని రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అశ్రద్ధ చేయకుండా ఈ కార్యక్రమాన్ని విధిగా చేపట్టాలని రేవంత్ కోరారు. పల్లా రాజేశ్వర రెడ్డి రాజీనామాతో ఈ ఖాళీ ఏర్పడింది.

### భీమిలి నుంచి వైసిపి ఎన్నికల

# ప్రచారం



*27న ప్రచార సభకు భారీగా ఏర్పాట్లు*

*ఎన్నికల ప్రచార శంఖం పూరించనున్న జగన్*

విశాఖపట్టణం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 25: కీలకమైన ఎన్నికల ప్రచారానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుడుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారాన్ని దుమ్మురేపేలా పక్కా వ్యూహంతో ముందుకు సాగుతోంది. ఈ క్రమంలోనే ఈ నెల 27 శనివారం నుంచి ప్రచార పర్వానికి నాందిపలక నున్నారు. తూర్పున ఉన్న విశాఖపట్నంలోని భీమిలి నియోకవర్గం నుంచి ఎన్నికల ప్రచార శంఖం పూరించనుంది. దీనికి సంబంధించి ఏర్పాట్లు సైతం ముమ్మరంగా సాగుతున్నాయి. సిఎం జగన్ పాల్గొనే సభ కావడంతో ఏర్పాట్లు భారీగా చేస్తున్నారు. వచ్చే ఎన్నికలను అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలకంగా భవిస్తున్న విషయం తెలిసిందే. రెండోసారి వరుసగా విజయం దక్కించుకుని అధికారంలోకి రావడం ద్వారా రికార్డు సృష్టించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో ఎదురయ్యే భారీ పోటీని ముందుగానే అంచనా వేసిన.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం.. దానిని దీటుగా ఎదుర్కొనేందుకు అస్త్ర శస్త్రాలతో ఇప్పటికే సిద్ధమైం ది. ప్రధానంగా ఈ 56 మాసాల తమ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమం, ఇతర పథకాలు, నాడు నేడు, జగనన్న ఇళ్లు.. ఇలా ఇతర కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లనుంది. అదేసమయంలో గత ప్రభుత్వానికి.. తమ ప్రభుత్వానికి మధ్య తేడా చూడాలంటూ..

2వ పేజీలో...

# హైకోర్టుకు వంద ఎకరాలు ఎలా ఇస్తారు

**కొత్తగా మళ్లీ క్యాంపు కార్యాలయం కడతారా**

**మేం కడితే వద్దన్నవారు ఇప్పడెలా సమర్థించుకుంటారు**

**రైతుబంధు ఇస్తున్నామని దావోస్ వేదికగా సిఎం అబద్దాలు**

**త్వరలోనే కెసిఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేస్తారు**

**మీడియాతో చిట్‌చాట్లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**

2వ పేజీలో...



### కుటుంబాన్ని చీల్చిందే

# జగన్ అన్న

**అందుకు సాక్ష్యం నేనూ..అమ్మ విజయలక్ష్మి**

**వైఎస్ విధానాలకు పాతరేసిన జగన్**

**ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు కావడం లేదు**

**కాకినాడలో ఘాటు విమర్శలు చేసిన పిసిసి చీఫ్ షర్మిల**

5వ పేజీలో...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 25: అక్రమాలతో ఎదిగిన అధికారి సంపాదన వెలుగులోకి వస్తోంది. ఒకటి రెండు కాదు ఏకంగా నాలుగైదు వందల కోట్లు ఆస్తులు వెనకేసుకున్నట్టు అవినీతి నిరోధక శాఖాధికారులు అంచనా వేస్తున్నారు. 30 గంటలకు జరుపుతున్న సోదాలు, విచారణలో మైండ్ బ్లాంక్ అయ్యే సంపద వెలుగు చూస్తోంది. హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్, రేరా డైరెక్టర్‌గా ఉంటూ అక్రమ సంపాదనతో ఎదిగిన శివబాలకృష్ణ ఇంట్లో భారీగా ఆస్తులు బయట పడుతున్నాయి. మార్కెట్ విలువ ప్రకారం 400 కోట్లకుపైగానే ఆయన సంపాదన ఉంటుందని అధికారులు చెబుతున్నారు. నగలు, నగదు ఆస్తుల పత్రాలు స్వాధీనం చేసుకున్నారు.

2వ పేజీలో...



### అక్రమాస్తుల అనకొండ

# శివబాలకృష్ణ

**వంద ఎకరాల భూపత్రాలు..డబ్బుల కట్టలు**

**భారీగా నగలు, నగదు స్వాధీనం**

**కొనసాగిన ఎసిబి సోదాలు**

### ఉందిగా జాగా..

2వ పేజీలో...

# వేసేయ్ పాగా



వరంగల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 25: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఓరుగల్లు భూములకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. నగరం చుట్టూ పక్కల ఎకరం ధర లక్షల్లో ఉంటే ఇప్పుడు రూ. కోట్లలోకి ఎగబాకింది. నగరం, నగరం చుట్టు పక్కల జరుగుతున్న అభివృద్ధితో పాటు పట్టణ జనాభా సైతం గణనీయంగా పెరగడం భూముల రేట్లు పెరగడానికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అయితే భూముల విలువ పెరుగుదలతో పాటు అంతే స్థాయిలో వివాదాలు, కబ్జాలు పెరగడం గమనార్హం. అధికారం అండదండలతో, రెవెన్యూ, న్యాయ వ్యవస్థలోని లోపభూయిష్టమైన విధానాలను అకలింపు చేసుకుంటున్న కబ్జా గ్యాంగులు భూ వివాదాలకు పాల్పడుతూ కోట్ల విలువ చేసే భూములను అక్రమించుకుంటున్నాయి. గడిచిన ఐదేళ్లలో ఈ తరహా దందాలు, కేసులు ఓరుగల్లులో వేలల్లో ఉండటం గమనార్హం. రెవెన్యూ అధికారులే స్వయంగా నకిలీ పత్రాల తయారీలో కబ్జా గ్యాంగులకు సహకరిస్తుండడం విశేషం. కొంతమంది పోలీసులు కబ్జా గ్యాంగుల భారీ అఫర్లకు సరెండరవుతున్నాయి. కబ్జాగ్యాంగులు ఎక్కడెక్కడ ఖాళీ స్థలాలు ఉన్నాయో తొలుత గుర్తిస్తాయి. సదరు స్థలాల వైపు అసలు యజమానులు ఏళ్లుగా రాకపోవడాన్ని తెలుసుకుంటాయి. ఆ స్థలాల యజమానులు స్థానికంగా ఉండడం లేదని నిర్ధారించుకుంటాయి.

ఘట్టానికి ఆహ్వానితులుగా తరలివచ్చిన విశిష్టులు ఆ తరువాత ప్రత్యేకంగా బాలరాముడిని సందర్శించుకున్నారు. మరుసటి రోజు మంగళవారం నుంచి దర్శనం సార్వత్రికం అయింది. తొలిరోజునే దాదాపు ఐదులక్షల మంది వరకూ దర్శనం చేసుకున్నారు. ఈ సంఖ్య ఈ వారాంతంలో మరింత పెరుగుతుందని, ఫిబ్రవరి అంతా కూడా ఇదే విధంగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు. మంళవారం తెల్లవారు జామున మూడు గంటలకు దర్శనానికి భక్తులు బారులు తీరారు. కాగా జనం కిక్కిరిసిన దశలో కొద్ది సేపు దర్శనం నిలిపివేయాల్సి వచ్చింది. ఆలయం ప్రాంగణం, అయోధ్యలో పలు ప్రాంతాలలో జనం కిక్కిరిసి ఉన్నారు. దీనితో పరిస్థితిని సమీక్షించుకుని అధికారులు రోజంతా అయోధ్యకు వచ్చే వాహనాలను శివార్లకు చాలా దూరంలోనే నిలిపివేశారు. పరిస్థితిని సమీక్షించిన తరువాతనే ఈ వాహనాల ను అయోధ్యలోకి పంపించేందుకు వీలుం టుందని తెలిపారు. నెలరోజుల పాటు మంత్రులు, ఉన్నతా ధికారులు, సెలబ్రిటీలు ఎవరూ కూడా దర్శనానికి రాకుండా ఉండటం మంచిదని అధికారులు సూచిస్తున్నారు. ఈ విషయాన్ని ప్రధానికి తెలియచేయడంతో, దీనికి అనుగుణంగానే ప్రధాని ఇప్పుడు మంత్రులకు దీనిపై తగు సలహాలు వెలువరిం చినట్లు వెల్లడైంది.

చేయాల్సిన స్థలంపై ఫేక్ లింక్ మరియు డాక్యుమెంట్స్‌ను సృష్టిస్తున్న కబ్జా గ్యాంగులు తమ భూమిని కబ్జా చేస్తున్నారంటూ అసలు యజమానికంటే ముందే కోర్టుకెక్కి రాద్ధాంతం మొదలుపెడతారు. అంతకంటే ముందు సదరు యజమాని ఒకే అస్తిని ఇద్దరు వేర్వేరు వ్యక్తులకు విక్రయించినట్లు నకిలీ పత్రాలు సృష్టిస్తారు. ఆ ఇద్దరు వ్యక్తులు అదే స్థలాన్ని మరికొంతమందికి విక్రయించినట్లుగా లింక్ డాక్యుమెంట్లు తయారు చేస్తారు. వాస్తవానికి వీరంతా కబ్జా ముఠాల సభ్యులే అయి ఉంటున్నారు. తమ మధ్య అస్తికి సంబంధించిన వివాదం ఏర్పడిందని, వాటి పత్రాలు తమవద్ద ఉన్నాయని విన్నవిస్తూ వేర్వేరుగా న్యాయస్థానాల్ని ఆశ్రయిస్తున్నారు. వాటన్నింటిని పరిశీలించి వాదనలు విన్న అనంతరం వారిలో ఎవరికో ఒకరికి అనుకూలంగా న్యాయస్థానం తీర్పిస్తే, ఆ ప్రతులను పట్టుకుని తాము

వేస్తారు. స్థలం యజమాని తనకున్న భూమిలో కొంత భాగాన్ని అయన బంధువుకు గిఫ్ట్ డీడ్ రాసినట్లుగా కబ్జాగ్యాంగులు నకిలీ పత్రాలు సృష్టిస్తాయి. యజమాని సమీప బంధువు సదరు స్థలాన్ని ఒకరికి విక్రయించగా అయన నుంచి వారి నుంచి తాము కొనుగోలు చేసినట్లుగా నకిలీ లింకు డాక్యుమెంట్లను సృష్టిస్తారు. అసలైన యజమానులకు, వారి వారసులెవరైనా ఆ స్థలంలోకి వచ్చి తమదేనని గట్టిగా నిలదీస్తే, ఆ అస్తిలో కొంత భాగమే మీదని, మిగతాదంతా తమదేనని చెప్పి దబాయిస్తారు. అందుకు అధారంగా తాము తయారు చేసిన లింకు డాక్యుమెంట్లను చూపెడుతున్నారు. స్థల యజమాని నుంచి కొంతమంది భూమి కొనుగోలు చేసినట్లుగా నకిలీ పత్రాలు సృష్టిస్తారు. ఆ అస్తి ఇద్దరు లేదా ముగ్గురు చేతులు మారినట్లుగా లింకు డాక్యుమెంట్లను తయారు చేస్తారు. వారి నుంచి

చేయాలనుకుంటున్న స్థల వివరాలతో దరఖాస్తు చేస్తున్నారు. కొందరు అధికారులు, సిబ్బంది సహకారంతో కొత్త తేదీలతో రిజిస్ట్రేషన్ జరిగినట్లుగా ఉన్న పత్రాలను పొందుతారు. ఈ పత్రాల అధారంగా కొన్నాళ్లపాటు ఖాళీ అస్తి పన్ను, ఇతరత్రా పన్నులు చెల్లిస్తుంటారు. కొన్ని రోజుల తర్వాత ఆ స్థలాన్ని అక్రమించేస్తారు. యజమాని ఈ విషయం గుర్తించి స్థలం మీదకు వెళ్తే తమ పేరిట ఉన్న పత్రాలను చూపించి బెదిరింపులకు పాల్పడుతారు. స్టాంప్ వెండర్స్ సాయంతో కూడా భూకబ్జాలకు పాల్పడుతుంటారు. స్టాంప్ వెండర్స్ రోజువారీ విక్రయాల రిజిస్ట్రర్‌లోని క్రమసంఖ్యలో అక్కడక్కడ ఖాళీలు వదిలేలా చూస్తారు. కొంతకాలం తర్వాత పాత తేదీలతో కూడిన ఆ స్టాంపు పేపర్లను కబ్జా ముఠా సభ్యులు కొంటారు. వాటిని అడ్డం పెట్టుకుని నకిలీ పత్రాలు సృష్టిస్తూ భూముల కబ్జాలకు పాల్పడుతున్నారు

# ఓటర్లపై ఒత్తిడి తెచ్చే వారిపై కఠిన చర్యలు

**మొదటిపేజీ తరువాయి...**

నేషనల్ ఓటర్స్‌డే సందర్భంగా జేఎన్‌టీయూలో నిర్వహించిన సభలో గవర్నర్ మాట్లాడుతూ ఓటు వేయకపోతే ఆత్మహత్య చేసుకుంటా అని ఓ అభ్యర్థి అన్నారని ఎలక్షన్ కమిషన్ అలాంటి వాళ్లపై చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లను ఎవరూ ఒత్తిడి చేయవద్దన్నారు. ఓట్ మోస్ట్ పవర్ ఫుల్ ఆయుధమని.. డెమొక్రసీ బతకాలి అంటే ఓటు వేయాలని స్పష్టం చేశారు. మంచి అభ్యర్థిని ఎన్నుకుంటే మంచి పాలన అందుతుందని... ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని గవర్నర్ కోరారు. ఓటు వేయడం అందరి హక్కు అని గవర్నర్ అన్నారు. స్టేట్ సెంట్రల్ ఎలక్షన్ కమిషన్‌కు మధ్య వారధిగా ఉండటం తన బాధ్యత అని చెప్పుకొచ్చారు. సాధారణ ఎన్నికలను విజయవంతంగా జరిపినందుకు శుభాకాంక్షలు తెలిపారు. తొలిసారి హోం ఓటింగ్ మంచి పరిణామమన్నారు. ఓటు హక్కు వినియోగం అనేది యుద్ధంలో పాల్గొన్నట్లు అనుకోవాలని నేను నోటా ఓటుకు వ్యతిరేకం అని కూడా గవర్నర్ స్పష్టం చేశారు. బరిలో ఉన్న ఎవరో ఒకరిని యువత ఎన్నుకోవాలని గవర్నర్ తమిళి సై సూచించారు.

# అక్రమాస్తుల అనకొండ శివబాలకృష్ణ

**మొదటిపేజీ తరువాయి...**

నానక్‌రామ్‌గూడలోని బాలకృష్ణ ఇంట్లో రూ. 84 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌లో విల్లాలు, ప్లాట్లు నగర శివారు ప్రాంతాల్లో ఎకరాల కొద్దీ ల్యాండ్‌కు సంబంధించిన డాక్యుమెంట్స్ అధికారులకు దొరికాయి. దాదాపు 100 ఎకరాల ల్యాండ్ పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. కొడకండ్లలో 17 ఎకరాలు, కల్వకుర్తిలో 26 ఎకరాలు, యాదాద్రిలో 23 ఎకరాలు, జనగామలో 24 ఎకరాల భూములు ఉన్నట్టు పత్రాలు లభ్యమయ్యాయి. ఇవన్నీ కూడా బినామీల పేర్లతో ఉన్నాయి. మొత్తం 20 చోట్ల సోదాలు నిర్వహించిన ఏసీబీ అధికారులు..2 కిలోలకుపైగా బంగారు అభరణాలు, భారీగా వెండి వెలికి తీశారు. 80కి పైగా అత్యంత ఖరీదైన వాచ్‌లు గుర్తించారు. పెద్ద మొత్తంలో ఐఫోన్ల సీజ్ చేశారు. జనాలను అడ్డదిడ్డంగా తొక్కేసి వచ్చినదంతా మెక్కేసి అక్రమార్జనకు అలవాటు పడిన శివబాలకృష్ణ ఇన్నాళ్లకు చిక్కాడని అయన బాధితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పైసా లేనిదే అయన అపాయింట్‌మెంట్ కూడా దొరకదని... పని చేయాలంటే లంచం ముట్టచెప్పాల్సిందేనంటున్నారు. అలా అయన బాధితులు వేల సంఖ్యల్లో ఉన్నరని సమాచారం. శివ బాలకృష్ణ భారీగా అక్రమ కట్టడాలకి కూడా అనుమతులు ఇచ్చినట్టు ఆరోపణలు వస్తున్నాయి. అందుకే అవినీతి నిరోధక శాఖాధికారులు వారిపై కూడా దృష్టి పెట్టారట. అయన హయాంలో అనుమతులు పొందిన కట్టడాలు సేకరిస్తున్నారు. రూల్స్ వ్యతిరేకంగా ఉంటే వాటికి ఎలా అనుమతులు వచ్చి ఉంటాయనే దిశగా కేసును విచారణ చేపట్టనున్నారు.

హైదరాబాద్‌లో ఏసీబీకి చిక్కిన అవినీతి అనకొండను అధికారులు అరెస్టు చేశారు. శివబాలకృష్ణ నివాసాల్లో బుధవారం ఏసీబీ తనిఖీలు నిర్వహించింది. ఈ సోదాల్లో బారీగా అక్రమ అస్తులు వెలుగు చూశాయి. దీంతో అయన్ని అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరిచారు. అక్రమాస్తుల చిట్టా చూసిన జనం ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఓ సాధారణ ప్రభుత్వ ఉద్యోగి వందల కోట్లు అస్తులు సంపాదించారంటే ముక్కున వేలేసుకుంటున్నారు. బుధవారం అయన నివాసాల్లో దాడులు చేసిన ఏసీబీ అధికారులకు దిమ్మదిరికే అస్తులు వెలుగులోకి వచ్చాయి. వంద కోట్లకుపైగా అస్తులు వెలికి తీశారు. శివబాలకృష్ణ నివాశాల్లో సుమారు 14 బృందాలు తనిఖీలు చేపట్టాయి. అయనకి ఉన్న ఇళ్లు, బంధువులు ఇళ్లల్లో కూడా సోదాలు జరిపారు. ప్రస్తుతం అధికారులు చెబుతున్న లెక్కల ప్రకారం వంద కోట్లపై అస్తులు గురించారు. ఇంకా చాలా అస్తులు మదింపు చేయాల్సి ఉంది. బ్యాంకు లాకర్లు తెరవలేదని అంటున్నారు. అవి తెరిస్తే ఇంకా ఎన్ని కోట్ల రూపాయల అస్తులు వెలుగులోకి వస్తాయో అన్న అనుమానం ఉంది. బుధవారం ఉదయం మొదలైన తనిఖీలు ఇంకా కొనసాగుతున్నాయి. అయన ఇంట్లో క్యాష్ కౌంటింగ్ యంత్రాలు పెట్టి మరీ డబ్బులు లెక్కించారు. తవ్వే కొద్ది వెలుగులోకి వస్తున్న అయన అక్రమాస్తుల గుట్టలను చూసిన అధికారులు షాక్ తిన్నారు. చివరకు అయన్ని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. లెక్కిస్తున్న కొద్దీ నోట్ల కట్టలు బయటపడుతూనే ఉన్నాయి. ఇప్పటి వరకు రూ. 40లక్షల నగదు, రెండు కిలోల బంగారం, 60 ఖరీదైన వాచ్ లు, 14 విలువైన మొబైల్ ఫోన్లు, 10 ల్యాప్‌టాప్‌లు గుర్తించారు. దీంతో పాటు స్థిర, చరాస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.100 కోట్లకు పైగానే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. బ్యాంకు లాకర్లు, బంధువుల ఇళ్లలో సోదాలు ముగిసిన తర్వాత అస్తుల వివరాలను చెబుతామని అధికారులు తెలిపారు. రాజకీయ నేతల అండదండలతో పాటు ఉన్నతాధికారుల సహకారంతోనే కోట్లకు పడగలెత్తినట్లు తెలుస్తోంది. 14 బృందాలు 20 చోట్ల చేపట్టిన ఈ సో దాలు బుధవారం అర్ధరాత్రి వరకు కొనసాగాయి. మణికొండలోని ఆదిత్యపోర్ట్ వ్యూలో విల్లా నంబర్ 25లో శివబాలకృష్ణ నివాసం ఉంటున్నారు. 2018 నుంచి 2023 వరకు హెచ్‌ఎండీఏ ప్లానింగ్ డైరెక్టర్‌గా పనిచేసిన అయన, ఆరు నెలల క్రితం రెరా(రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ ఆథారిటీ) కార్యదర్శిగా బదిలీ అయ్యారు. మెట్రోరైల్ ప్లానింగ్ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. శివబాలకృష్ణపై అవినీతి ఆరోపణలు రావటంతో అయన అస్తుల చిట్టాపై ఇటీవల ఏసీబీ ఆరా తీసింది. ఆదాయానికి మించిన అస్తుల ఆధారాలు సేకరించి.. సోదాలు నిర్వహించింది. నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చ నున్నట్టు వివరించారు. శివబాలకృష్ణ ఇంట్లో ఏసీబీ సోదాలు హెచ్‌ఎండీఏలో కలకలం రేపాయి. ఏసీబీ దాడుల సమాచారంతో అమీర్‌పేట స్వర్ణజయంతి కాంప్లెక్స్‌లోని హెచ్‌ఎండీఏ కార్యాలయంలోని పట్టణ ప్రణాళికా విభాగం(ఎ÷-లానింగ్)లో నిశ్శబ్దం నెలకొన్నది. ఏసీబీ అధికారులు కార్యాలయంలోనూ సోదాలు చేస్తారన్న ప్రచారంతో ఉన్నతాధికారులు అందోళనకు గురయ్యారు.

# కనుమరుగౌతున్న గుట్టలు

**క్వారీలుగా తలపిస్తున్న గుంతలు**

" అక్రమ మట్టి రవాణ ప్రభుత్వ భూముల రక్షణ బాధ్యత రెవిన్యూ శాఖ అధికారులదే అంటున్న జిల్లా ఉన్నతాధికారులు..

" అక్రమ మట్టి తవ్వకాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు..



సిద్దిపేట యదార్థవాది ప్రతినిధి జనవరి 25 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని పలు ప్రాంతాలలో సహజ వనరులను కుంచం శ్రీకాంత్, వల్లెపు స్వామిలు, సెలవురోజుకు ఒక రోజుకుముందు సాయంత్రం నాలుగు గంటల నుండి మొదలుకొని రాత్రి పగలు అనే తేడాలేకుండా మట్టిని అక్రమంగా తరలిస్తున్నప్పటికి సంబంధిత అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తుండడంతో పలు అనుమానాలు తలెత్తుతున్నాయని ప్రజలు అంటున్నారు. ఇలా కొన్ని రోజులుగా మండల పరిధిలోని గ్రామాల శివారుల్లో అక్రమంగా మట్టిని తరలిస్తూ లక్షల రూపాయలు గడిస్తున్నారు. మల్లన్న సాగర్, రంగనాయక్ సాగర్ ప్రాజెక్టుల నుండి సాగునీటి కోసం పెద్దఎత్తున తవ్విన కాల్వ మట్టిని ఇరువైపులా సమీప ప్రాంతంలో గుట్టలవలె పోసిన మట్టిపై అక్రమార్కుల కన్ను పడింది, అంతేకాకుండా యేనె గుట్టలను మొదలుకొని రాతి గుట్టల వరకు వదలని వీరికి కొందరు రియల్ వ్యాపారులు తోడై అక్రమాలకు పాల్పడుతున్నారని కొండపాక, రవీంద్ర నగర్, దుద్దెడ కుకునూరుపల్లి తిమ్మారెడ్డిపల్లి మర్పడుగా సిరిసినగండ్ల అయా గ్రాల ప్రజలు అంటున్నారు. కుంచం శ్రీకాంత్, వల్లెపు స్వామి యంత్రాలు మొరాయిస్తే, అక్రమ రియల్ వ్యాపారస్తులు, వారి అనుచరులతో జేసిబి, టిప్పర్లను తెప్పించి అర్ధరాత్రి వేళలో మట్టిని కొల్లగొడుతున్నారు. ఒక్కో ట్రిప్పునకు సుమారు పదివేలనుండి ఇరవై ఐదు వేల వరకు తీసుకుంటున్నట్లు సమాచారం. ఇదంత స్థానిక సర్పంచ్ లు సైతం ఈ అక్రమ మట్టి తవ్వకాలపై పెదవి ఇప్పక పోవడతో గ్రామస్తుల్లో నాయకత్వంపై వ్యతిరేకతను పెంచుతుంది. పేరుకే సర్పంచ్ లు కానీ గ్రామ అభివృద్ధి కోసం పట్టించుకోవడం లేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. కేవలం చైర్మన్ల పేరు చెప్పి గ్రామ సంపదను అడ్డదారిలో కొల్లగొడుతున్న కోట్లాది రూపాయల గ్రామ ఖజానాకు గండికొట్టారని స్థానిక మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు ఆరోపించారు, ఇకనైనా వారిని అరికట్టకపోతే వారి అక్రమ తవ్వకాల ఆగడాలకు అంతేలేకుండాపోతుందని, ఇప్పటికైనాస్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, మేలుకొని గ్రామాలకు దక్కాల్సిన సంపదను దక్కేలా చూడాలని అంటున్నారు అయా ప్రజా సంఘాల నాయకులు. గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న ప్రతి సంపద అవసరమేనని అంటున్నారు పలు కుల సంఘాల నాయకులు. ఇకనైనా ప్రజాప్రతినిధులు నాయకులు పట్టిచుకోకపోతే గ్రామ పరిధిలో ఉన్న ఖనిజ సంపద కనుమరుగు కాకతప్పదని, కాపాడవాల్సిన బాధ్యతగా రెవిన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులదేనని అంటున్నారు ప్రజలు, మీవల్ల కాకపోతే మేమె అక్రమ తవ్వకాలను అడ్డుకుంటామని పలు ప్రజా సంఘాల నాయకులు అంటున్నారు.



తహశీల్దార్ చిల్లా శ్రీనివాస్ వివరణ కోరగా ఇప్పటి వరకు అక్రమ మట్టి తవ్వకాల విషయం మా దృష్టికి రాలేదు, ఎవరైనా పిర్యాదు చేస్తె తప్పకుండా చర్యలు తీసుకుంటాం అని అన్నారు. ఇప్పటివరకు మానుండి ఎవరికి మట్టి తవ్వకాలకు అనుమతులు ఇవ్వలేదు. అంతేకాకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న విషయం కూడా మా దృష్టికి ఇంతవరకు రాలేదు, కనుక మీ ప్రశ్నలతోటి మాకు టైమ్ వేస్ట్ చేయకండి అంటూ దురుసుగా వ్యవహరించారు తహశీల్దార్ శ్రీనివాస్. ప్రతిదానికి తహశీల్దారే కారణం కాదు, ఇరిగేషన్ అధికారులతో పాటు మైనింగ్ అధికారులది కూడా బాధ్యత ఉంటుందని అన్నారు. ఇప్పటికైనా ఆరెండు శాఖల అధికారులు కల్సివస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు అంతేకాకుండా ఎవరైనా మట్టి తవ్వకాలపై ఫిర్యాదు చేస్తే, తప్పకుండా అక్రమ మట్టి తవ్వకాలు చేపడుతున్న వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటాం వాహనాలను సీజ్ చేస్తామన్నారు.

# భీమిలి నుంచి వైసిపి ఎన్నికల ప్రచారం




**మొదటిపేజీ తరువాయి...**

ప్రజలకు అయా విషయాలపైనా పోలికలు చూపించే ప్రయత్నం కూడా చేయనుంది. మొత్తంగా..అధికారవైఎస్సార్ సీపీ.. ఎన్నికల సంగ్రామంలోకి దాదాపు దిగిపోయినట్టే కనిపిస్తోంది. మొత్తం ఉత్తరాంధ్ర జిల్లాల్లో 34 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిలో గత 2019లోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. అయితే.. ఇప్పుడు రానున్న ఎన్నికల్లో మరిన్ని స్థానాల్లోనూ విజయం దక్కించుకునేందుకు పక్కా ఎ÷-లాన్‌తో ముందుకు సాగాలని నిర్ణయించుకుంది. ఉద్దానంలో ఏర్పాటు చేసిన కిడ్నీ పరిశోధన కేంద్రం సహా.. కిడ్నీ రోగులకు అందిస్తున్న పింఛన్లు, వెనుక బడిన జిల్లాగా ఉన్న శ్రీకాకుళంలో చేపట్టిన అభివృద్ధి, మత్స్యకారుల కుటుంబాలకు చేస్తున్న మేళ్లు.. ఇతర ప్రాజెక్టుల నిర్మాణం.. పోర్టుల ఏర్పాటు వంటి అంశాలను ప్రచార వస్తువులుగా మార్చుకోనుంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజియన్ పరిధిలోని నాయకులు, ప్రజాప్రతినిధులను రానున్న ఎన్నికలకు సమాయత్తం చేసేలా ఈ నెల 27న భీమిలిలో నిర్వహిస్తున్న సభకు పార్టీ అధిక ప్రాధాన్యం ఇస్తోంది. భీమిలి నియోజక వర్గంలోని సంగివలసలో ఈ సభను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సభకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొననున్నారు. వచ్చే ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు పోవాలనే అంశంపై ప్రజాప్రతినిధులకు అయన దిశానిర్దేశర చేయనున్నారు. తద్వారా.. ఎన్నికల శంఖారావానికి శ్రీకారం చుట్టనున్నారు. మరో రెండు మాసాల్లోనే ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీనికి సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఒకవైపు ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో ఓటర్ల తుదిజాబితాను కూడా విడుదల చేసింది. అదే సమయంలో పోలింగ్‌బూత్‌లు, భద్రత, అధికారుల బదిలీలు..తదితర కీలక అంశాలపైనా దృష్టి పెట్టింది. ఈ పరిణామాలతో వచ్చే ఫిబ్రవరిలో ఏ రోజైనా.. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకున్న రాజకీయ పార్టీలు ప్రచారం దిశగా అడుగులు వేస్తున్నాయి. ఈ క్రమంలో ఇతర పార్టీలకన్నా.. అధికార పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్‌ఒక అడుగు ముందే ఉంది. ఇప్పటికే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులకు సంబంధించిన కసరత్తును ముమ్మరం చేసింది. దాదాపు 60 నియోజకవర్గాల్లో ఇంచార్జ్‌లను కూడా నియమించింది. మిగిలిన నియోజకవర్గాలపైనాదృష్టి పెట్టింది.

ఎక్కువమందిలో కనిపిస్తోంది. ఈ కారణాలు బడ్జెట్ పై ఎక్కువ ఫోకస్ పెట్టేలా చేస్తున్నాయి. ఎన్నికల ఏడాదిలో పెట్టే బడ్జెట్ ఎప్పుడూ పెద్ద ఇంపాక్ట్ చూపదు. కానీ మారిన పరిస్థితులు, రాజకీయ సమీకరణాల కారణంగా బడ్జెట్‌పై అంచనాలు పెరిగిపోతున్నాయి. ఉద్యోగ కల్పన, నైపుణ్యాల అభివృద్ధి, అంత్రెపెన్యూర్‌షిప్ ఇలాంటి వాటిపై జెడ్ జనరేషన్ భారీగా ఆశలు పెట్టుకుంది.ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఉన్న సెక్టార్లపై ఈసారి తాత్కాలిక బడ్జెట్ దృష్టి పెట్టే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. నిరుద్యోగత పెరిగిపోతున్న టైంలో వారికి సరైన దారి చూపేందుకు వీటిపై ప్రభుత్వం దృష్టి పెట్టే ఛాన్స్ ఉందని అంటున్నారు. అలాంటి సెక్టార్లకు ప్రొడెక్షన్ లింక్డ్ ఇన్సెటివ్ స్కీమ్ ద్వారా చేయూత ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయి.ఎక్కువ మొత్తంలో ఉద్యోగాలు కల్పించే గార్మెంట్స్, జ్యూవెలరీ, హ్యాండిక్రాఫ్ట్ లాంటి విభాగాలకు పీఎల్ఐ స్కీమ్‌లు మరింతగా ఇంప్లిమెంట్ చేయనున్నారు. ప్రస్తుతం స్కీమ్‌లో 14 విభాగాలు ఉన్నాయి. అందులో చాలా వరకు అనుకున్న స్థాయిలో ఉద్యోగాల కల్పన చేయలేకపోతున్నాయి. అందుకే వాటిలో మార్పులు చేర్పులు ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా మహిళల ఆదాయం పెంచేందుకు పీఎల్ఐ స్కీమ్ ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ స్కీమ్‌లో ఉన్న కంపెనీల్లో చాలా వరకు ఉద్యోగాల కల్పనలో విఫలమయ్యాయి. అందుకే వీటిని రివైజ్ చేసి మరికొన్ని సెక్టార్లను ఇందులో చేర్చనున్నారు. లెథర్, గార్మెంట్, జ్యూవెలరీ, హ్యాండీక్రాఫ్ట్ లాంటి భారీగా ఉద్యోగాలు అందించే విభాగాలను చేరిస్తే పథకం అసలు లక్ష్యం నెరవేరుతుందని నిపుణులు సూచిస్తున్నారు. కరోనా తర్వాత వర్క్ కల్చర్ పూర్తిగా మారిపోయింది. చాలా కంపెనీలు రిమోట్ పనికే ప్రాధాన్యత ఇస్తున్నాయి. దీన్ని దృష్టి పెట్టుకొని కూడా కొన్ని వెసులుబాటులు కల్పించాల్సి ఉంటుందని నిపుణులు, యువత ఆలోచనగా ఉంది. అదే టైంలో ఫ్రీలాన్స్ ఉద్యోగాలపైవు కూడా యువత దృష్టి పెట్టింది. దీని వల్ల కూడా ఆదాయం పెంచుకునే మార్గాలను అన్వేషిస్తున్నారు. ఇలాంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వగలిగితే మంచిదని అంటున్నారు. భారీగా పెరిగిపోతున్న ఇంటి కనుగోలు అంశంపై కూడా దృష్టి పెట్టాలని యువత కోరుకుంటోంది. ప్రస్తుతం ఉన్న ఫైనాన్స్ ఫొజిషన్‌లోనే ప్రభుత్వ సాయంతో ఇంటిని కొనుక్కోవాలని ఆశిస్తోంది. రియల్‌ఎస్టేస్ నుంచి కూడా కొన్ని అభ్యంతరాలు ఉన్నాయి. ఓ ప్రాజెక్టు ప్రారంభించాలంటే... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి 30కిపైగా అనుమతు కావాల్సి ఉంది. దీని కారణంగా ప్రాజెక్టు అలస్యమై రేట్లు పెరిగిపోతున్నాయని వారి వాదన. దీనికి ఒక సింగిల్ విండో సిస్టమ్ ఉంటే కచ్చితంగా ఇన్‌టైంలో అనుమతులు వస్తాయని చెబుతున్నారు. అందరికీ ఇళ్లు అనే కాన్సెప్టులో దీన్ని ఆలోచించి త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని యువతరం అభ్యర్థిస్తోంది. ముఖ్యంగా జనరేషన్ జెడ్‌లో ఈ బడ్జెట్‌పై భారీ అంచనాలో ఉన్నాయని అర్థిక విశ్లేషకులు చెబుతున్నారు. ఉద్యోగ కల్పన, విద్యాసంస్కరణలు, పన్ను రాయితీపై అంశాలపై వీళ్ల ఫోకస్ ఎక్కువగా ఉందని చెబుతున్నారు. 2000 తర్వాత పుట్టిన వారిని జెడ్ జనరేషన్ అంటారు. ఈ జెడ్ జనరేషన్ టెక్నికల్ సావీగా ఉంటారు. జీవితంపై క్లారిటీతో సమాజం పట్ల పూర్తి అవగాహనతో ఉంటారు. ప్రపంచ జనాభాలో వీళ్లదే పైచేయి. సుమారు 45 నుంచి 50 శాతం వరకు జనరేషన్ జెడ్ ఉంటారని లెక్కలు చెబుతున్నాయి. అందుకే ప్రభుత్వాలు తీసుకుంటున్న పాలసీలు వీళ్లను కూడా దృష్టిలో పెట్టుకోవాల్సి ఉంటుందని అంటున్నారు. ప్రస్తుతం లేఆఫ్‌ల దశ నడుస్తోంది. గతేడాది కార్పొరేట్ ఉద్యోగాల్లో భారీగాకోతలు పడ్డాయి. ఈ ఏడాది కూడా అంతకు మించి ఉంటాయన్న టాక్ నడుస్తోంది. ఇలాంటి టైంలో వాటికి అడ్డుకట్ట పడేలా ప్రభుత్వం చర్యలు ఉండాలని ఆశిస్తోందీ జనరేషన్. అందుకే బడ్జెట్‌లో అద్భుతాలు ఉండాలని కోరుకుంటున్నారు. ప్రస్తుత కాలంలో విద్య చాలా భారంగా మారిపోతోంది. ఓ దశ దాటి తర్వాత చదవాలని యువతరానికి ఉన్నప్పటికీ చదివించే స్థాయిలో పేరెంట్స్ ఉండటం లేదు. అర్థిక కమిట్‌మెంట్స్‌లో పై చదువులు చదవలేక ఏదో జాబ్‌లో సెటిల్ అయిపోతున్నారు. అందుకే అలాంటి వారికి వెసులుబాటు కలిగేలా విద్యారుణాలపై కరుణించాలని ఆశిస్తున్నారు. ఈసారి బడ్జెట్‌లో విద్యకు ఇచ్చే కేటాయింపులు పెంచాలని కోరుతున్నారు. విద్యాసంబంధిత వస్తుసేవలపై జీఎస్టీ స్లాబ్స్ విషయంలో కూడా కాస్త కనికరించాలని కోరుతున్నారు

కంపెనీలకు ఇందులో స్థలాలను కేటాయించారు. మరిన్ని సంస్థలకూ ప్లాట్లు ఇవ్వనున్నారు. ఈ క్రమంలో మౌలిక సదుపాయాల కల్పన పనులు పూర్తయిన వెంటనే పార్క్‌ను ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం దండు మల్కాపూర్‌లోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా (ఎంఎస్ఎంఈ) గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ సమీపంలోనే ఈ బొమ్మల తయారీ పార్క్ కోసం 106 ఎకరాలు కేటాయించిన విషయం తెలిసిందే. అందులో రహదారులు,బహిరంగ స్థలంపోగా మిగిలిన స్థలంలో 196 ప్లాట్లను అభివృద్ధి చేస్తున్నారు. ఇప్పటివరకు 32 ఎకరాల్లో ప్లాట్లను 16 కంపెనీలకు కేటాయించారు. ఈ పార్క్‌తో సుమారు రూ. 200 కోట్ల పెట్టుబడులు, దాదాపు 25,000 ఉద్యోగాలు వస్తాయని అంచనా.

ముందుచూపుతో..: దేశీయ మార్కెట్‌లో లభిస్తున్న వివిధ రకాల బొమ్మల్లో అత్యధికం చైనా నుంచి దిగుమతి అవుతున్నవే. ఈ నేపథ్యంలో ముందుచూపుతో తెలంగాణను బొమ్మల తయారీకి



కేంద్రంగా తీర్చిదిద్దాలని గత కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే ఎక్కడా లేనివిధంగా 106 ఎకరాల్లో టాయ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పార్క్‌కు అంకురార్పణ చేసింది. ప్రస్తుతం బొమ్మల తయారీ రంగం ఎంతో విస్తరించింది. గతంలో మాదిరి కేవలం చెక్క బొమ్మలకు పరిమితం కాకుండా ప్లాస్టిక్ టాయ్స్, సాఫ్ట్ టాయ్స్, స్టెమ్ టాయ్స్, రోబోటిక్ అండ్ ఎలక్ట్రానిక్ టాయ్స్, నాన్-టాక్సిక్ టాయ్స్, ఉడెన్ అండ్ ట్రెడిషనల్ టాయ్స్, మాంటెస్సోరీ అండ్ ఎడ్యుకేషనల్ టాయ్స్ తదితర అనేక రకాల బొమ్మలు తయారవుతున్నాయి. పిల్లలకు విద్యను, విజ్ఞానాన్ని అందించేందుకు కూడా బొమ్మలను వినియోగిస్తున్నారు. దీంతో బొమ్మల తయారీకి విస్తృత అవకాశాలున్నాయని, దేశంలో మంచి మార్కెట్ కూడా ఉందని అధికారులు చెప్తున్నారు.

# పోలీసులకు సేవా పతకాలు

### తెలుగు రాష్ట్రాల పోలీసులకు పురస్కారాలు
### దేవేంద్రసింగ్ చౌహాన్, సౌమ్యా మిశ్రాలకు చోటు

న్యూఢిల్లీ, : గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసు, ఫైర్ సర్వీస్, హోంగార్డ్, సివిల్ డిఫెన్స్ అధికారులకు కేంద్ర హోం శాఖ వివిధ పోలీసులు పతకాలను ప్రకటించింది. దేశవ్యాప్తంగా 1132 మందికి గ్యాలంట్రీ పతకాలు అందజేయనుంది. ఈ మేరకు అవార్డుల జాబితాను విడుదల చేసింది. ఇందులో 275 మందికి పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరికి ప్రెసిడెంట్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ, 102 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 753 మందికి పోలీసు విశిష్ట సేవా పతకాలను ప్రకటించింది.వీరిలో తెలంగాణ నుంచి 20 మందికి పతకాలు దక్కాయి. అందులో రాష్ట్రానికి 6 గ్యాలెంటరీ, 12 ఉత్తమ ప్రతిభ, 2 రాష్ట్రపతి అవార్డులు ఉన్నాయి. సీనియర్ పోలీసు అధికారి దేవేంద్ర సింగ్ చౌహాన్, అదనపు డీజీ సౌమ్య మిశ్రాకు రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు దక్కాయి. అదేవిధంగా రాష్ట్రానికి చెందిన ఐదుగురు కానిస్టేబుళ్లు, ఒక ఏఆర్ ఎస్సై, 12 మంది అధికారులు విశిష్ట సేవ పతకాలు లభించాయి. వీరితోపాటు ఇద్దరు జైళ్ల శాఖ అధికారులు ప్రెసిడెంట్ మెడల్స్ అందుకోనున్నారు. ఇక ఉత్తమ ప్రతిభ కేటగిరీలో అంధ్రప్రదేశ్‌కు 9 అవార్డులు దక్కాయి. ఈ పురస్కారాల్లో తెలుగు రాష్ట్రాల్లో 29 మందికి పతకాలు దక్కాయి. తెలంగాణ నుంచి 20 మంది.. ఏపీ నుంచి 9 మందికి పతకాలు ప్రకటించారు. ఏపీలో 9 మందికి పోలీస్ విశిష్ట సేవా పతకాలు ఇవ్వనున్నారు. తెలంగాణ నుంచి అరుగురు మెడల్ ఫర్ గ్యాలంట్రీ, ఇద్దరు రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 12 మంది పోలీస్ విశిష్ట సేవా పతకాలు అందుకోనున్నారు. తెలంగాణ అదనపు డీజీలు సౌమ్యా మిశ్రా, దేవేంద్ర సింగ్ చౌహాన్ లకు రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు వరించాయి. గ్యాలంట్రీ పతకాలు దక్కించుకున్న 277 మందిలో అత్యధికంగా జమ్మూ కశ్మీర్ నుంచి 72 మంది పోలీసులు, ఛత్తీస్ గఢ్ నుంచి 26 మంది, ఝార్ఖండ్ నుంచి 26, మహారాష్ట్ర నుంచి 18 మంది ఉన్నారు. సీఆర్పీఎఫ్ (అఖీఖఈ) నుంచి 65 మంది, సశస్త్ర సీమాబల్ నుంచి 21 మందికి ఈ పురస్కారాలు వరించాయి. అలాగే, లెఫ్ట్ వింగ్ తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో విధులు నిర్వరిస్తోన్న 119 మంది, జమ్మూ కశ్మీర్ లో పని చేస్తోన్న 133 మంది మెడల్స్ దక్కాయి.

# మందిరానికి కేజీల కొద్దీ బంగారం విరాళం



అయోధ్య: దాదాపు 500 ఏళ్ల తరువాత అయోధ్యలో రామయ్య కొలువుతీరాడు. భారతదేశంతో పాటు విదేశాలలోని భక్తులు సైతం చారిత్రాత్మక ఘట్టాన్ని లైవ్ స్ట్రీమింగ్లో వీక్షించారు. దేశ వ్యాప్తంగా అధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట అభిజిత్ లగ్నం ముహూర్తంలో ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరిగింది. జన్మభూమిలో రాముడు కొలువు దీరాలని భావించి రోజువారీ కూలీల నంచి కుబేరుల వరకు దేశ విదేశాల్లోని భక్తులు అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి తమ వంతుగా విరాళం ప్రకటించారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి భూరి విరాళం సూరత్కు చెందిన వజ్రాల వ్యాపారి అందించారు. వి దిలీప్ కుమార్ అనే డైమండ్ బిజినెస్ మ్యాన్ కుటుంబం రామయ్యకు తన వంతుగా 101 కేజీల బంగారాన్ని విరాళం ఇచ్చారు. ఆలయంలో నిర్మించిన తలుపులకు బంగారం పూత పూయడం తెలిసిందే. అయితే మార్కెట్లో ఉన్న ధర ఆధారంగా చూస్తే.. వజ్రాల వ్యాపారి దిలీప్ కుమార్ ఫ్యామిలీ రామాలయానికి దాదాపు రూ.68 కోట్లు రామ మందిరం ట్రస్టుకు విరాళం అందించినట్లు తెలుస్తోంది.రామయ్య గుడి నిర్మాణానికి వచ్చిన భారీ విరాళం ఇదే. అయోధ్య రామ మందిర నిర్మాణానికి రెండో అతిపెద్ద విరాళాన్ని అధ్యాత్మిక గురువు మొరారీ బాపు అందించారు. రామ మందిరం కోసం మొరారీ బాపు రూ. 11.3 కోట్లను అందించారు. అమెరికా, బ్రిటన్, కెనడాలోని తన అనుచరుల విరాళాల ద్వారా నిధులు 8 కోట్లు రూపాయలు జమకూర్చినట్లు సమాచారం. సూరత్ కు చెందిన మరో వజ్రాల వ్యాపారి గోవింద్ భాయ్ ధోలాకియా రూ.11 కోట్లు విరాళం ఇచ్చారు. శ్రీ రామకృష్ణ ఎక్స్పోర్ట్స్ వ్యవస్థాపకుడే ఈ డోలాకియా. యూపీకి చెందిన ఒక వ్యక్తి రామాలయం నిర్మాణానికి అప్పుడు చేశాడు. అయోధ్యలో రామ జన్మభూమిలో కొలువు తీరనున్నడంతో ఆ వ్యక్తి కోటి రూపాయల విరాళం ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు. అందుకోసం 16 ఎకరాల పొలాన్ని అమ్మేయగా రూ.85 లక్షలు వచ్చింది. మిగతా 15 లక్షలను అప్పుగా తీసుకొచ్చి మరీ మొత్తం రూ.1కోటి విరాళం అందించినట్లు సమాచారం.

## జాతీయ జెండా వద్ద అంబేడ్కర్, రాజ్యాంగ పుస్తక ప్రతిమలను పెట్టాలి.

సిద్దిపేట యదార్థవాది ప్రతినిధి: జనవరి 26 భారత గణతంత్ర దినోత్సవాన్ని దేశంలోని పీడిత ప్రజల విముక్తి దినోత్సవంగా భావిస్తూ ధర్మ సమాజ్ పార్టీ డిఎస్పీ అధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో భారత రాజ్యాంగ రథయాత్ర కార్యక్రమాన్ని స్థానిక బీజేఆర్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ముస్తాబాద్ చౌరస్తా వరకు విద్యార్థులు మేధావులు ప్రజాస్వామ్యవాదులు భారత రాజ్యాంగ ప్రేమికులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రోల్ల రవిబాబు మాట్లాడుతూ దేశ ప్రజలందరిలో సామాజిక, అర్థిక, రాజకీయ మార్పులకి కారణమైన అతి పవిత్రమైన విప్లవ గ్రంథమే భారత రాజ్యాంగం అని దళితులు, శూద్రులు, పీడితులు, మనుషులుగా గుర్తింపబడిన రోజు, గౌరవించబడిన రోజు గౌరవించబడి రాజ్యము లెక్క (గణ) లోకి తీసుకున్న రోజు. మనకు స్వేచ్ఛ, సమానత్వం లభించిన రోజు. మనం భద్రంగా బ్రతకటానికి రాజ్యం నుండి హక్కులు పొందిన రోజు అదే జనవరి 26 గణతంత్ర దినోత్సవం. రిపబ్లిక్ డే అంటే రాజ్యాంగం అమలైన రోజు ఈ దేశం లో ఉన్న మనువాద పాలకవర్గాలు అంతా జనవరి 26న భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని దాని ప్రియాంబుల్ లోని సారాంశాన్ని అది ఇచ్చిన సమానత్వ హక్కులను అది రచించిన అంబేద్కర్ ను ప్రచారం చేయడం లేదు - ఇది 74 యేండ్లు గా ఈ దేశంలో అమలవుతున్న వంచన, దీన్ని గుర్తించిన ధర్మ సమాజ్ పార్టీ డిఎస్పి గత 9 సంవత్సరాలుగా జనవరి 26న భారత రాజ్యాంగ రథయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. బీసీ ఎస్సీ ఎస్టీ కులాలకు చెందిన వారే కాకుండా కార్మికులు, కర్షకులు, మహిళలు ఎంతో కొంత అభివృద్ధి సాధించి మనందరం చదువుకొని ఉద్యోగం సంపాదించి కొంత అర్థిక వెసులుబాటు కలిగి ఉన్నది అంటే అది కచ్చితంగా మన కన్నతల్లి లాంటి అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం చలవే. అందుకే ఈ రోజున భారత గణతంత్ర దినాన్నీ మనకు మళ్లీ పునర్జన్మ గా భావించాలి. ఈ దేశంలోని 90శాతం అణగారిన వర్గాల అందరిని భారత రాజ్యాంగం తన రెక్కల క్రింద భద్రపరుచుకుని బ్రతికిస్తుంది. ఇది మండే సూర్య గోళం లాంటి సత్యం కావున అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో గల్లీ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు తప్పనిసరిగా భారత రాజ్యాంగానికి జిల్లా ప్రతినిధిగా ఉన్నా గౌరవ జిల్లా కలెక్టర్ గారు బాధ్యత వహించి జాతీయ జెండా వద్ద బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ప్రతిమ మరియు భారత రాజ్యాంగ పుస్తక ప్రతిమను, రాజ్యాంగ పీఠికను చదవడం తప్పకుండా జెండా అవిష్కరణ కార్యక్రమంలో ఉండే విధంగా ఆదేశించాలని ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో డీఎస్పీ జిల్లా నాయకులు సురేష్ డిబి. రాజ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలు డిజిటల్ హబ్‌లుగా మారడం ఈ టేబుల్ నమూనాల రూపకల్పనలో ప్రధానాంశంగా మారాయి. టాబ్లా ముందు భాగంలో సాంప్రదాయ గ్రామ తరగతి గదితో ప్రారంభించి, అంధ్రప్రదేశ్ విద్యా సంస్కరణల కథనాన్ని టేబుల్‌లో చిత్రించారు. ఈ దృశ్యం వాహనం రెండు వైపులా ఉండే అధునిక ప్లే స్కూల్ కాన్సెప్ట్‌గా మారుతుంది. అలా భవిష్యత్తులోకి అడుగు పెడుతూ, పూర్తి సన్నద్ధమైన సైన్స్ ల్యాబ్ టేబుల్‌లో కలిసిపోతుంది. కంప్యూటర్ టాబ్లెట్‌లలో నేర్చుకునే, చురుకుగా పని చేయడంలో నిమగ్నమైన విద్యార్థులను మరోవైపు ప్రదర్శిస్తుంది. చివరగా ఒక స్టేట్ ఆఫ్ ది అర్ట్ డిజిటల్ క్లాస్‌రూమ్ వెనుక భాగాన్ని ఆక్రమించింది. ఇంటరాక్టివ్ ప్యానెల్‌లు, స్మార్ట్ టీవీ , ద్విభాషా పాఠ్యపుస్తకాలు, సైన్స్ ఆర్టికల్‌లు, గణిత పరికరాల డిజిటల్ డిస్‌ప్లేలతో టాబ్లా పూర్తి అవుతుంది. పర్యవేక్షక నోడల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ పోతుల మాట్లాడుతూ 55 సెకనుల థీమ్ సాంగ్ పరేడ్‌లో ఉంటుందని అన్నారు. అంధ్రప్రదేశ్ ఇటీవల అడాప్ట్ చేసుకున్న వినూత్న విద్యా విధానం, డిజిటల్ టెక్నాలజీ, 21వ శతాబ్ది పౌరులను ఎలా తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని ఈ పాట వివరిస్తుందన్నారు. అంధప్రదేశ్‌కు చెందిన 18 మంది స్థానిక వ్యక్తుల బృంద కవాతు ఈ పాటకు ప్రాణం పోస్తుందన్నారు. సాంకేతిక నిపుణులు, వర్కర్ల బృందం టాబ్లా ను సూక్ష్మంగా రూపొందించారనీ, బొమ్మలకు జీవం పోసిన రూపాన్ని అందించారు అని చెప్పారు.

## దేశానికి స్వచ్ఛ పాఠాలు నేర్పిన సిద్దిపేట



### సిద్దిపేట కు గోదావరి జలాలు మీ హయాంలోనె జరిగింది అనే గొప్ప సంతృప్తి నిచ్చింది..
### మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట యదార్థవాది ప్రతినిధి: దేశానికి స్వచ్ఛ పాఠాలు నేర్పిన సిద్దిపేట అని ఎన్నో అవార్డులు సాధించడమే కాకుండా సాగు త్రాగు నీటిని సాధించడం గొప్ప సంతృప్తి నిచ్చిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. గురువారం సిద్దిపేట రెడ్డి సంక్షేమ భవన్ లో సిద్దిపేట నియోజకవర్గ సర్పంచ్ ఉప సర్పంచ్ ల సమ్మేళనంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ సిద్దిపేట సాగు త్రాగు నీరు గోదావరి జల కల మన హయాంలో కావడం గొప్ప సంతృప్తిని ఇచ్చింది మండుటెండల్లో మత్తల్లు దుంకిన చెరువుల్లో గోదారమ్మ కు స్వాగతం పలికిన గొప్ప పని లో మనం భాగస్వామ్యం అయ్యామని అన్నారు. అవార్డు ల్లో ఆదర్శం మన సిద్దిపేట అని అది మీ చైతన్యంతోనే సాధ్యమైందని తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తర్వాత దేశములో తొలి ఓడిఫ్( బహిరంగ మల విసర్జన రహిత ) నియోజకవర్గం గా సిద్దిపేట ఘనత సాధించదన్నారు. నియోజకవర్గంలో 47అవార్డులు 33 జాతీయ స్థాయి అవార్డు లు, 9 రాష్ట్ర స్థాయి అవార్డులు, 5 జిల్లా స్థాయి అవార్డ్ లు వచ్చాయని గుర్తు చేసుకున్నారు. నియోజకవర్గంలో46 గ్రామాలకు నిర్మల్ పురస్కార్ లు లభించాయని దేశానికి మొదటి పౌరుడు రాష్ట్రపతి.. గ్రామానికి మొదటి పౌరుడు సర్పంచ్ అని మొదటి పౌరుడు అనేది ఒక గుర్తింపు మాత్రమే కాదు. గ్రామ అభివృద్ధి ని, సంక్షేమాన్ని ముందుండి నడిపేవాడు సర్పంచ్ అని అన్నారు. ఒక రకంగా చెప్పాలంటే ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి, మంత్రి, ఎమ్మెల్యే కంటే ఓ ప్రజా ప్రతినిధిగా సర్పంచ్ కొన్ని కఠిన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. గ్రామంలో పంచాయితీలు గొడవలకు సర్పంచ్ నే పెద్ద మనిషి. ఇరు వర్గాలు నిత్యం కళ్ళముందే ఉంటారని ఎవరి వైపు తీర్పు చెప్పినా ఇంకొకరికి కంటు కావలసిందేనని అవతలి వ్యక్తి ముఖం మీదనే నాలుగు మాటలు అని పోతాడని అన్నారు. ప్రజా సేవలో మీ పటిమ ఎల్లప్పుడూ ఉంటుందని ఎన్నో పనులు పట్టుదల తో సాదించుకున్నారని మీరు అంత నా కుటుంబ సభ్యులు మీకు కష్టం వస్తే నేను ఉన్న నాకు కష్టం వస్తే మీరు ఉన్నారని అన్నారు. మీకు అన్నింటి కి అండగా ఉంటా మన ప్రభుత్వం మన రాష్ట్రం లో మీ సారథ్యం లో అద్భుతమైన ప్రగతి సాదించుకున్నామని అన్నారు. సర్పంచ్ ల పదవి గడవు పొడగింపు పై పార్టీ తరుపున ప్రభుత్వం ని కోరుతమని తెలిపారు. మీరు సర్పంచ్ పదవి నె కాదు ఇంకా మంచి పదవులు పొందాలని ఆశిస్తున్నాన్నారు. పదవి వీడ్కోలు శుభాకాంక్షలు తెలుపుతూ ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాక్షించారు.

ఛార్జ్ అజహరుద్దీన్ కాంగ్రెస్ పార్టీకి, అతని పార్టీ పదవికి రాజీనామా చేయనున్నట్లు తెలిసింది. గత కొన్ని దశాబ్దాలుగా పార్టీని అంటిబెట్టుకుని ఉన్న అజహర్. తెలంగాణాలో పుట్టిపెరిగినా పార్టీ ఎక్కడ ఆదేశిస్తే అక్కడ పోటీ చేశారు. 2009లో ఉత్తరప్రదేశ్ లో మొరదాబాద్ ఎంపీ స్థానం నుంచి పోటీచేసి గెలుపొందారు. 2014లో రాజస్థాన్ లోని టోంక్ ఎంపీ స్థానంలో కూడా పోటీ చేసి పరాజయం చెందారు. అ తరువాత హెచ్ సీఏ అధ్యక్షునిగా గెలుపొందారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆఖరు నిమిషంలో జూబ్లీహిల్స్ టికెట్ కేటాయించడంతో అక్కడ నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయారు. అయితే ఏదో ఒక కోటాలో ఎమ్మెల్సీ పదవి వస్తుందని ఆయన ఆశించారు. అయితే ఎమ్మెల్యే కోటాలోనూ, గవర్నర్ కోటాలోనూ... రెండింటిలోనూ అజహర్ పేరు లేకపోవడంతో ఆయన ఇక కాంగ్రెస్ లో కొనసాగడం ఇష్టం లేక, అ పార్టీ సభ్యత్వానికి, టీపీసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేయాలనే తలంపుతో ఉన్నట్టు సమాచారం

ఈ క్రమంలో విసిల నియామకానికి మార్గం సుగమమైంది. నియామకాలకు సంబంధించిన దస్త్రంపై సీఎం రేవంత్‌రెడ్డి జనవరి 23న సంతకం చేశారని సమాచారం. ఈ ఫైల్ విద్యాశాఖకు చేరడంతో.. ఒకట్రెండు రోజుల్లో నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. ఆసక్తి, సరైన అర్హతలున్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తారు. అభ్యర్థుల నుంచి వచ్చిన దరఖాస్తులను సెర్చ్ కమిటీ పరిశీలనకు పంపిస్తారు. ఈ సెర్చ్ కమిటీ ముగ్గురు ప్రొఫెసర్ల పేర్లను ఎంపికచేసి ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గవర్నర్‌కు పంపిస్తుంది. గవర్నర్ ఆమోదించిన తర్వాత.. వీసీల నియామకాలకు సంబంధించి ప్రభుత్వం నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడుతాయి. మే నెలాఖరునాటికి ఈ పక్రియంతా పూర్తిచేసి.. పాత వీసీలు వైదొలగగానే కొత్త వీసీలు బాధ్యతలు చేపట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు తెలుగు

జూన్‌లో లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన సంగతి తెలిసిందే. ఈ కారణంగా అయనను పదవి నుంచి తప్పించారు. దీంతో అ స్థానం ఖాళీగా ఉంది. ప్రస్తుతం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఇన్‌చార్జ్ వీసీగా వ్యవహరిస్తున్నారు. అటవీ విశ్వవిద్యాలయం, మహిళా వర్సిటీ(కోఠి)లు ఇటీవలే ఏర్పడటంతో వీటికి కొత్తగా వీసీలను నియమించాల్సి ఉంది. అయితే ఈ రెండింటికి సెర్చ్ కమిటీతో నిమిత్తం లేకుండానే వీసీలను నియమించే వెసులుబాటు ఉన్నది. వీసీల ఎంపిక పక్రియను సెర్చ్ కమిటీలు చేపడుతాయి. యూజీసీ నిబంధనల ప్రకారం ఒక్కో వర్సిటీకి ముగ్గురితో సెర్చ్ కమిటీ ఏర్పడుతుంది. వీటిని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో జారీచేస్తుంది. ప్రభుత్వ నామిని, యూజీసీ చైర్మన్ నామిని, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈసీ) నామినీలతో ఈ సెర్చ్ కమిటీ ఏర్పడుతుంది. ఈ కమిటీ సమావేశమై అందరి బయోడేటాలను పరిశీలించి, ముగ్గురు పేర్లను వీసీగా నియమించేందుకు సూచిస్తారు. కనీసం ప్రొఫెసర్ 10 సంవత్సరాలుగా పనిచేసి ఉండాలి. లేదా

పరిశోధన, అకడమిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పదేండ్ల అనుభవం కలిగి ఉండాలి. వీసీని మూడేండ్ల కాల పరిమితికి నియమిస్తారు. కాల పరిమితి ముగియగానే వైదొలగాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని 15 విశ్వవిద్యాలయాల్లో బోధన, బోధనేతర సిబ్బంది పోస్టుల భర్తీకి తలపెట్టిన 'ది తెలంగాణ యూనివర్సిటీస్ కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లు'ను కాంగ్రెస్ ప్రభుత్వం ఉపసంహరించుకోనుంది. పాత పద్ధతిలోనే వర్సిటీ రిక్రూట్‌మెంట్లు నిర్వహించాలని నిర్ణయించింది. ఏ యూనివర్సిటీ పరిధిలోని పోస్టులను అయా వర్సిటీలే నోటిఫికేషన్లు జారీచేసి, భర్తీచేస్తాయి. అయా పోస్టుల భర్తీకి ఎలాంటి స్క్రీనింగ్ టెస్ట్ ఉండదు. సర్టిఫికెట్ల పరిశీలన, ఇంటర్వ్యూ విధానంలో నియామకాలను పూర్తిచేస్తారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లు ఉపసంహ రణకు ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవలే విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని ఆదేశించారు. దీంతో ఈ బిల్లు ఉపసంహరణకు రాజ్‌భవన్‌తో సీఎంవో, విద్యాశాఖ వర్గాలు సంప్రదింపులు జరుపుతున్నాయి.

# ఫిబ్రవరి నెల నుంచి ఉచిత్ విద్యుత్ హామీ



హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 25: కరెంట్ బిల్లులపై రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు హామీ అమలు చేస్తామని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రెండు వందల యూనిట్లలోపు కరెంట్ బిల్లు వచ్చే వారికి ఫిబ్రవరి నెల నుంచి ఉచిత్ విద్యుత్ హామీ అమలులోకి వస్తుందని వెల్లడించారు. నగరంలోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సమావేశమైంది. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు సభ్యులు శ్రీధర్ బాబు, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ, ఇతర నేతలు పాల్గొన్నారు. ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన అరు గ్యారంటీ హామీల అమలుపై చర్చించిన కమిటీ.. ఉచిత విద్యుత్ అమలుపై కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు మంత్రి కోమటిరెడ్డి. గత ప్రభుత్వం కారణంగా లాభాల్లో ఉన్న రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, నిరుద్యోగ భృతి లాంటి ఎన్నో హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో కేసీఆర్ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని జోస్యం చెప్పారు. లక్ష కోట్లను కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట నీళ్లపాలు చేశారని విమర్శించారు.

అంతకుముంద నల్లగొండ కలెక్టరేట్‌లో నిన్న నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత 30 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని తాను వదులుకున్నానని, అలాంటి తనపై బీఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో అక్రమాలతోపాటు చత్తీస్‌గఢ్‌లో కరెంటు కొనుగోళ్లలో అవినీతి బయటపడుతుందన్న భయంతోనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ ఇచ్చిన అరు గ్యారెంటీలను వంద రోజుల్లోపు అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. గత కొన్ని రోజులుగా ఉచిత విద్యుత్ హామీ అమలుపై బీఆర్ఎస్ నేతలు తెలంగాణ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. కొత్త ఏర్పాటైన రోజు నుంచే ఎన్నికల హామీలను అమలు చేయాలని మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు.. సీఎం రేవంత్ రెడ్డిని, మంత్రి కోమటిరెడ్డిని డిమాండ్ చేస్తున్నారు. రైతు బంధు నిధుల విడుదల తక్షణమే జరపాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చిన బీఆర్ఎస్ నేతలు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ హామీ ఏమైందని వీలు చిక్కినప్పుడల్లా నిలదీస్తున్నారు. అయితే గత ప్రభుత్వం చేసిన అప్పులు, ప్రాజెక్టులు, కరెంట్ పై విధివిధానాలను పూర్తి స్థాయిలో పరిశీలించిన తరువాత సాధ్యమైనంత త్వరగా ఉచిత విద్యుత్ ను అమలు చేసి అక్కాచెల్లెమ్మలకు అర్థిక భారం తొలగిస్తామని చెబుతూనే ఉన్నారు. ఒకవేళ సాధ్యమైనంత త్వరగా ఉచిత్ విద్యుత్ పై ప్రకటన చేయకపోతే, రాష్ట్రం నుంచి కరెంట్ బిల్లులను ఢిల్లీలోని సోనియా గాంధీ ఇంటికి పంపించే ఉద్యమాన్ని చేపడతామని కేటీఆర్ ట్వీట్లు చేయడం తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి నెల నుంచి రెండు వందల యూనిట్ల లోపు వారికి ఉచిత విద్యుత్ అందిస్తామని ప్రకటన చేసింది.

# మణుగూరులో జీరో దందా

మణుగూరు యదార్థవాది ప్రతినిధి, జనవరి 25: నాణ్యత లేని జీరో అమ్మకాలు సాగిస్తూ..ప్రభుత్వ అదాయానికి భారీగా గండి కొడుతున్నా...అడిగే నాథుడు లేక కొంతమంది వ్యాపారస్తుల అగడాలకు అంతులేకుండా పోతోంది. కరోనా సమయంలో ప్రజల అత్యంత అవసరాలను అసరాగా చేసుకున్న వ్యాపారులు రేట్లను అమాంతంగా పెంచేశారు. కాలం చెల్లిన సరుకులకు సైతం కొత్త స్టిక్కర్లు అంటించి అమ్మేశారు. మార్జిన్ ఎక్కువ వచ్చే నాసిరకమైన బ్రాండ్లను తెచ్చి రెట్టింపు ధరలకు అమ్మిన దాఖలాలు లేకపోలేదు. కరోనా సమయం లో బిల్లులు లేకుండా ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టిన కొన్ని బ్రాండ్ల సరుకులను నేటికీ కొన్ని ఏజెన్సీల వ్యాపారులు మార్కెట్లో గుట్టు చప్పుడు కాకుండా అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతు న్నారని సమాచారం కొన్ని సరుకులకు మాత్రమే బిల్లులు చూపిస్తూ తమ జీరోదందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. రెండు, మూడో రకం సరుకులను అంతగడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడు తున్నారు. సరుకులు కొనే ముందు జి.ఎస్.టి పేరుతో వినియోగ దారుల నుండి అదనంగా డబ్బులు వసూలు చేసే దుకాణాదారులు ఎంతమంది సరుకులు కొనేవారికి జి.ఎస్.టి తో కూడిన ఒరిజినల్ బిల్లులు ఇస్తున్నారు. రూ. కోట్లల్లో వ్యాపారం చేసేవారు రూ. వేలల్లో. రూ. లక్షల్లో వ్యాపారం చేసే వారు రూ. వందల్లో మాత్రమే అమ్మకాలు చూపుతూ ప్రభుత్వ అదాయానికి భారీగా గండికొడుతున్నారు. అటు ప్రభుత్వాన్ని.. ఇటు జనాలను మోసం చేస్తూ వ్యాపారాలు చేసే వారెక్కువయ్యారు. ప్రముఖ పారిశ్రామికమైన మణుగూరు పట్టణంలో జీరో దందా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల మణుగూరులోని ప్రముఖ వ్యాపార సంస్థలపై ఏకకాలంలో జరిగిన అదాయపన్ను శాఖ సోదాలు కలకలం సృష్టించాయి. అకస్మాత్తుగా మణుగూరులో ఐటీ దాడులు జరగడంతో కొందరు బడా వ్యాపారులు బెంబేలెత్తిపోయారు. ఏజెన్సీ ప్రాంతంలో పెద్దమొత్తంలో అస్తులు సంపాదిం చడం జీరోదందా కూడా ఒకమార్గమనే తెలుస్తోంది.కరోనా మహ మ్మారితో ప్రపంచమే అతలాకుతమైతే...కొందరు కిరాణా వ్యాపార స్తులకు కాసులు కురిపించింది. మణుగూరులోనే రూ. కోట్లల్లో జీరోదందా యథేచ్ఛగా సాగిందని బహిరంగంగా చెప్పొచ్చు.

## నరసరావుపేట ఎంపీ సీటులో మంత్రి విడదల రజినీ?

ఏపీలో వైసీపీ చేపట్టిన ఇన్ ఛార్జ్ ల మార్పు చేర్పులు అధిష్టానానికి ఓవైపు తలనొప్పిగా మారుతున్న నేపథ్యంలో మరోవైపు సిట్టింగ్ ప్రజాప్రతినిధుల రాజీనామాలు చికాకు పెడుతున్నాయి. దీంతో సీఎం జగన్ ఇన్ చార్జ్ ల మార్పు ఐదో జాబితాపై అచితూచి అడుగులు వేస్తున్నారు. వైసీపీ చేపట్టిన ఇన్ ఛార్జ్ ల మార్పుల్లో చిలకలూరిపేట ఎమ్మెల్యేగా ఉన్న మంత్రి విడదల రజనీని అక్కడి నుంచి గుంటూరు పశ్చిమ సీటుకు మార్చారు. దీంతో అమె అక్కడ పనిచేసుకోవడం మొదలుపెట్టేశారు. అయితే తాజాగా పల్నాడు జిల్లా నరసరావుపేట ఎంపీగా ఉన్న లావు కృష్ణదేవరాయలను గుంటూరు ఎంపీగా వెళ్లాలని అధిష్టానం కోరడం, దానికి నిరాకరిస్తూ అయన రాజీనామా చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం జగన్ ఐదో జాబితాలో నరసరావుపేట సీటుపై దృష్టిసారించారు. ఇందులో భాగంగా నరసరావుపేట ఎంపీ సీటులో మంత్రి విడదల రజినీని బరిలోకి దింపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. నరసరావుపేట ఎంపీ స్థానంలో వైసీపీ నేత నాగార్జున యాదవ్ కు అవకాశం ఇవ్వాలని ప్రయత్నించినా అయన గెలిచే అవకాశాలు లేవని తేలిపోవడంతో వైసీపీ దృష్టి ఇప్పుడు మంత్రి విడదల రజనీపై పడింది. అలానే మోదుగుల కూడా మౌనం వహించడంతో ఇప్పటికే గుంటూరు పశ్చిమ సీటుకు మార్చిన రజనీని తిరిగి నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా ప్రకటించే అవకాశాలున్నాయి. అదే జరిగితే వైసీపీ ఇన్ చార్జ్ ల మార్పుల్ని వెనక్కి తీసుకున్న తొలి నియోజకవర్గంగా గుంటూరు పశ్చిమ నిలవబోతోంది. ఎంపీ శ్రీకృష్ణ మార్పు ఏమో గాని వైసిపి నాయుకులకు కార్యకర్తలకు మాత్రం పిచ్చి ఎక్కుతుంది. రోజు ఒక పేరు తెర మీదకు వస్తుంది.

# రోజాకు సొంత పార్టీ శ్రేణులు టార్గెట్



విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 25: వైసీపీలో మంత్రి రోజాకు వ్యతిరేకంగా కుట్ర జరుగుతోంది. అమెను సొంత పార్టీ శ్రేణులు టార్గెట్ చేసుకుంటున్నాయి. సరిగ్గా ఎన్నికల ముంగిట తమ స్వరం వినిపిస్తున్నారు. ఏకకాలంలో ముప్పేట దాడి చేస్తుండడంతో.. రోజా వెనుక ఏదో జరుగుతోందన్న అనుమానం పెరుగుతోంది. ఈ ఎన్నికల్లో అమెకు టికెట్ లేదన్న ప్రచారం ఎప్పటి నుంచో ఉంది. కానీ తనకు టికెట్ తప్పకుండా లభిస్తుంది అన్న ధీమాతో రోజా ఉన్నారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే రోజాను టార్గెట్ చేసుకొని నగిరి నియోజకవర్గ వైసిపి ప్రజాప్రతినిధులు తీవ్ర ఆరోపణలు చేస్తుండడం సంచలనం కలిగిస్తోంది. ఇదంతా రోజాకు టిక్కెట్ ఎగ్గొట్టేందుకు జరుగుతున్న ప్రయత్నమని ప్రచారం జరుగుతోంది.పుత్తూరు మున్సిపాలిటీకి చెందిన ఓ మహిళా దళిత కౌన్సిలర్ తిరుపతిలో రోజాకు వ్యతిరేకంగా ప్రెస్ మీట్ పెట్టారు. మున్సిపల్ చైర్మన్ పదవి ఇస్తామని డబ్బులు తీసుకున్నారని.. కానీ రోజా ఇవ్వలేకపోయారని ఆరోపణలు చేశారు. కనీసం తీసుకున్న డబ్బులు కూడా ఇవ్వలేదని అవేదన వ్యక్తం చేశారు. వీటికి సంబంధించిన కొన్ని వీడియోలను సైతం ప్రదర్శించడం విశేషం. ప్రస్తుతం ఈ వీడియోలే సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు చిత్తూరు జడ్పీ సమావేశంలో నగిరి నియోజకవర్గానికి చెందిన జడ్పిటిసిలు మంత్రి రోజా తీరుపై మండిపడ్డారు. అభివృద్ధి పనులకు సంబంధించి సహకరించడం లేదని ఆరోపణలు చేశారు. అమెకు మరోసారి నగిరి టిక్కెట్ ఇస్తే ఓడిస్తామని కూడా ఛాలెంజ్ చేశారు.వాస్తవానికి మంత్రి రోజా వ్యవహార శైలి సొంత పార్టీ శ్రేణులకే మింగుడు పడడం లేదు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులతో అమెకు గిట్టడం లేదు. నియోజకవర్గంలోని ఏ ఒక్క నేతతో అమెకు సంబంధాలు ఉండవు. దీంతో అమె అభ్యర్థిత్వాన్ని ఎక్కువ మంది నేతలు వ్యతిరేకిస్తున్నారు. పైగా అసమ్మతి నేతలకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రోత్సాహం ఉంది. చాలామంది రోజాతో పని లేకుండానే మంత్రి పెద్దిరెడ్డితో పనులు చేయించుకుంటున్నారు. పుత్తూరు 17వ వార్డు కౌన్సిలర్ భువనేశ్వరి తాజాగా అర్కే రోజాపై తీవ్ర ఆరోపణలు చేశారు. పుత్తూరు మున్సిపల్ చైర్మన్ పదవి కోసం రోజా డబ్బు డిమాండ్ చేశారని ఆరోపించారు. రోజా తనను రూ.70 లక్షలు డిమాండ్ చేశారని.. చివరికి తాను రూ.40 లక్షలు ఇచ్చానని ఆరోపించారు. మంత్రి రోజా సోదరుడు కుమారస్వామి రెడ్డి పంపించిన వ్యక్తికి తాను మూడు విడతల్లో రూ.40 లక్షలు ఇచ్చినట్లు వెల్లడించారు. అఖరికి మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వకపోగా.. డబ్బులు కూడా తిరిగి ఇవ్వడం లేదని భువనేశ్వరి ఆరోపించారు.మరోవైపు, చిత్తూరు ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం అనంతరం వడమాల పేట, నింద్ర జడ్పీటీసీలు మురళీధర్ రెడ్డి, మల్లేశ్వరి మంగళవారం మీడియాతో మాట్లాడారు. మంత్రి రోజా గురించి చెబుతూ తమ అవేదనను వెలిబుచ్చారు. కక్ష సాధింపుతో రోజా తమను ఇబ్బందులకు గురి చేశారని.. అఖరికి అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుంటున్నారని అరోపించారు. అభివృద్ధి పనులకు కేటాయించిన జడ్పీ నిధులకు రోజా ప్రొసీడింగ్స్ ఇవ్వకుండా చేస్తున్నారని అన్నారు. భవనాలు ఉన్నప్పటికీ ఇప్పటి వరకు జడ్పీటీసీలకు ప్రత్యేక గదులు కేటాయించలేదని కౌన్సిలర్లు అగ్రహం వ్యక్తం చేశారు. తమకు జరుగుతున్న అన్యాయాలపై జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో చైర్మన్‌ను నిలదీశామని వడమాల పేట, నింద్ర జడ్పీటీసీలు జడ్పీటీసీలు మాట్లాడారు.సరిగ్గా వైసిపిలో అభ్యర్థులను మార్చుతున్న క్రమంలోనే రోజాను టార్గెట్ చేసుకుంటూ నగిరి వైసీపీ ప్రజాప్రతినిధులు రచ్చ చేస్తుండడం విశేషం. గత ఎన్నికల్లో సైతం అమె స్వల్ప మెజారిటీతో బయటపడ్డారు. ఈసారి మాత్రం అమెకు ఓటమి తప్పదని సంకేతాలు వస్తున్నాయి. సరిగ్గా ఇదే సమయంలో సొంత పార్టీ శ్రేణులు సైతం హెచ్చరిస్తుండడంతో హై కమాండ్ పునరాలోచనలో పడే అవకాశం ఉంది. నగిరి నియోజకవర్గ టికెట్ ఎట్టి పరిస్థితుల్లో రోజాకు దక్కదని వైసీపీ శ్రేణులు ప్రచారం చేస్తున్నారు. కానీ రోజా మాత్రం జగన్ పై విధేయత కనబరుస్తూనే తప్పకుండా తనకే టికెట్ వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరి అధినేత జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# జైభారత్ పార్టీ మేనిఫెస్టో విడుదల



### రైతుల సంక్షేమం లక్ష్యంగా హామీలు
### స్వయం ఉపాధి, ఉద్యోగాలకు పెద్దపీట
### నియోజకవర్గానికో పరిశ్రమతో నిరుద్యానికి చెక్

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 25: జై భారత్ నేషనల్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేసింది. సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అధ్యక్షతన నడుస్తున్న జైభారత్ పార్టీ మేనిఫెస్టోను కొద్దిసేపటి క్రితం విడుదల చేశారు. విద్యార్థి, అటో డ్రైవర్, మహిళలు, రైతు ద్వారా మేనిఫెస్టోను లక్ష్మీనారాయణ అందుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఈరోజు ఓటర్ల దినోత్సవమని.. ఓటు ప్రాధాన్యతను తెలిపే రోజని అన్నారు. అందువల్లే ఈ రోజు జై భారత్ పార్టీ మేనిఫెస్టో విడుదల చేశామన్నారు. ఇది ప్రజల్లో నుంచి వచ్చిన మేనిఫెస్టో అన్నారు. కాబట్టే.. ఇది పీపుల్స్ మేనిఫెస్టో అని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని మేనిఫెస్టోను రూపొందించామన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన కోసం తాము పోరాటం సాగిస్తామన్నారు. అన్ని ప్రాంతాలను పరిశీలించి, ప్రజలతో మాట్లాడిన తర్వాత ఈ మేనిఫెస్టో తయారు చేశామన్నారు. అన్నదాత లేకుంటే మనం లేమని... రైతులను అదుకోవాలన్నారు. అన్నదాతల అత్మహత్యలు లేని రాష్ట్రంగా ఏపీని మార్చాలని లక్ష్మీనారాయణ అన్నారు. స్వామినాథన్ ఉపాధి హామీ కింద ప్రతినెలా రైతులకు ఐదు వేలు అందించనున్నట్లు ప్రకటించారు.రైతు పండించే పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. సామాజిక వర్గాల పేరుతో రైతన్నలను జైభారత్ పార్టీ విడదీయదని స్పష్టం చేశారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి.. వారికి రుణాలు ఇచ్చేలా చేస్తాం. రైతులకు వడ్డీ లేని రుణాలు.. చట్టబద్దంగా రైతు కమిషన్ ఏర్పాటు, విత్తన చట్టం తెస్తామని పదేళ్లుగా కేంద్రం చెబుతున్నా.. దానిని తీసుకు రావడం లేదు. రాష్ట్రస్థాయిలో విత్తన చట్టం తీసుకువచ్చి అమలు చేస్తాం. ప్రకృతి వైపరిత్యాల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు పదిహేను వేలు.. పదిహేను రోజుల్లో చెల్లించే ఏర్పాటు చేస్తాం. ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించేలా పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. ప్రతి నియోజకవర్గంలో ఒక భారీ పరిశ్రమ నెలకొల్పుతాం. సొంత ప్రాంతాల్లోనే ఉపాధి మార్గాలను చూపిస్తాం. పట్టణ ఉపాధి హామీ పథకం కూడా అమలు చేస్తాం .ఏడాదిలో వంద రోజులు ఉపాధి హామీ కింద పనులు అప్పగిస్తాం. జైభారత్ పార్టీ ప్రతి ఏడాది జనవరి 26న రిపబ్లిక్ రోజున గ్రూపు వన్, గ్రూప్ టూ నోటిపికేషన్, సెప్టెంబర్ లో ఉపాధ్యాయ పోస్టులు, అక్టోబర్ 21 ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తాం అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తాం అని వివరించారు.



కాకినాడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 25: రాష్ట్రాన్ని,తన కుటుంబాన్ని చీల్చింది కాంగ్రెస్ అంటూ... జగన్ అన్న పెద్ద పెద్ద మాటలు మాట్లాడారని చెల్లి షర్మిల ఎద్దేవా చేశారు. వైఎస్ కుటుంబం చీలింది అంటే చేతులారా చేసుకున్నది జగన్ అన్న గారే అంటూ చెప్పుకొచ్చారు. దీనికి సాక్ష్యం దేవుడు, దీనికి సాక్ష్యం నా తల్లి వైఎస్సార్ భార్య విజయమ్మ అని వివరించారు. యావత్ కుటుంబం దీనికి సాక్ష్యంగా ఉన్నరని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి ఈ మేరకు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టాక వైఎస్ షర్మిల తన మార్క్ చూపిస్తున్నారు. సొంత అన్న అని కూడా చూడకుండా సీఎం జగన్‌ను ఏకిపారేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్, వైసీపీ ప్రభుత్వ పాలనపై పలు విమర్శలు గుప్పిస్తున్నారు. సీఎం జగన్‌పై ఏపీసీసీ చీఫ్ చేస్తున్న ఆరోపణలు, విమర్శలు రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారాయి. తాజాగా అన్న జగన్‌రెడ్డిపై షర్మిల రెడ్డి మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ.. రాష్ట్రాన్ని, తన కుటుంబాన్ని చీల్చిందని పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు జగన్ అన్న. దేవుడే గుణపాఠం చెప్తారట. నిజానికి ఆంధ్ర రాష్ట్రం ఇలా అభివృద్ధి లేకుండా దయనీయ స్థితిలో ఉంది అంటే కారణం జగన్ అన్నే. ఇవాళ వైఎస్సార్ కుటుంబం చీలింది అంటే అది చేతులారా చేసుకున్నది జగన్ అన్నే. దీనికి సాక్ష్యం దేవుడు... దీనికి సాక్ష్యం నా తల్లి, వైఎస్సార్ భార్య విజయమ్మ. దీనికి సాక్ష్యం నా యావత్ కుటుంబం. జగన్ మోహన్ రెడ్డి పార్టీ ఇబ్బందిలో ఉంటే.. 18 మంది రాజీనామాలు చేసి జగన్ అన్న వైపు నిలబడితే.... అధికారంలో వచ్చాకా మంత్రులను చేస్తా అన్నారు. ఇవాళ వాళ్ళలో ఎంత మంది మంత్రులుగా ఉన్నారు? వాళ్ళు అడిగితే అప్పుడు మాట కూడా మాట్లాడకుండా అండగా నిలబడ్డా. ఎందుకు అని అడగకుండా, స్వలాభం చూడకుండా, నిస్వార్థంగా ఏది అడిగితే అది చేశా. గత ఎన్నికల్లో బై బై బాబు అంటూ ఊరూరా తిరిగా. దేశంలోనే మోస్ట్ సక్సెస్ ఫుల్ క్యాంపెయిన్ చేశా. మిమ్మల్ని గెలిపించా. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఆ తర్వాత జగన్ మోహన్ రెడ్డి వేరే మనిషిగా మారిపోయాడు. నాకు వ్యక్తిగతంగా అన్యాయం చేసినా కూడా పర్వాలేదు అనుకున్నాను. మంచి ముఖ్యమంత్రి అయితే చాలు.. వైఎస్సార్ పేరు, ఆశయాలను నిలబెడితే చాలు అనుకున్న. ఈ ఐదేళ్లలో ముఖ్యమంత్రితో సహా అందరూ బీజేపీకి బానిసలుగా మారారు. బీజేపీకి ఒక్క ఎమ్మెల్యే లేడు, ఎంపీ లేడు. అయినా ఏపీలో బీజేపీ రాజ్యం ఏలుతుంది. జగన్ అయన పార్టీని, రాష్ట్రాన్ని బీజేపీ దగ్గర తాకట్టు పెట్టాడు. ప్రత్యేక హోదా అడగకుండా బానిస అయ్యారు. 5 ఏళ్లలో ఒక్కరోజు కూడా హోదా అడగలేదు. రాష్ట్రంలో ఇప్పుడు హోదా అన్న అంశమే లేదని అంటూ తనదైన శైలిలో జగన్‌పై షర్మిల విరుచుకుపడ్డారు. పోలవరం ప్రాజెక్ట్ వైఎస్సార్ డ్రీమ్ ప్రాజెక్ట్. అంతకు ముందు ఏ ప్రభుత్వాలు చేయని సాహసం వైఎస్సార్ చేశారు. వైఎస్సార్ 2004 లో ముఖ్యమంత్రిగా అయిన 6 నెలల్లో ప్రాజెక్ట్ పనులు మొదలు పెట్టారు. వైఎస్సార్ హయాంలో రూ.4500 కోట్లు ఖర్చు పెట్టి కాలువలు తవ్వించారు. 8 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 12 లక్షల ఎకరాల పాత ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యం. వైఎస్సార్ మరణించిన తర్వాత...టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్ట్‌ను నిర్లక్ష్యం చేశాయి. కాంగ్రెస్ పార్టీ పోలవరం ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇచ్చింది. బాబు అధికారంలో వచ్చాక అంచనా వ్యయం రూ.30 వేల కోట్లకు పెంచాడే తప్ప ఉపయోగం లేకుండా పోయిందని అన్నారు. వైఎస్సార్ పనితీరు మీలో కన్పిస్తే మీరు వైఎస్సార్ వారసులు అవుతారు. జగన్ ప్రభుత్వంలో వ్యవసాయం దండుగ. వైఎస్సార్ హయాంలో వ్యవసాయం ఒక పండుగ. వైఎస్సార్ మారా రాజశేఖర రెడ్డి వారసులు . వైఎస్సార్ నష్టపోతున్న కంపెనీలను ప్రభుత్వ పరం చేయించారు. మీరు ఉన్న ఆస్తులను అమ్ముతున్నారు. వైఎస్సార్ పేరును చెడగొట్టింది మీరు.. ఎంతో మంది త్యాగాలు చేస్తే మీరు ముఖ్యమంత్రి అయ్యారు. నా అనుకున్న వాళ్ళను అందరినీ దూరం చేశారు. వైఎస్సార్ పాలనకు జగన్ అన్న పాలనకు నక్కకు నాగ లోకానికి ఉన్నంత తేడా ఉందని వ్యాఖ్యలు చేశారు. నేను కాంగ్రెస్ పార్టీలో చేరే ముందు సోనియా గాంధీని కలిశా. వాళ్ళు వైఎస్సార్‌పై పెట్టుకున్న ప్రేమ అభిమానాన్ని చూశా. వైఎస్సార్ ఉంటే కాంగ్రెస్‌కు ఈ పరిస్థితి వచ్చేది కాదు అన్నారు. వైఎస్సార్ కుటుంబంలో జరిగిన అన్యాయానికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు. ఇవన్నీ అర్థం చేసుకున్న తర్వాత నేను కాంగ్రెస్‌తో కలిసి పనిచేసేందుకు ఒప్పుకున్న. నాన్న నాకు నేర్పించింది ప్రజల మధ్య ఉండాలని.. నన్ను కాంగ్రెస్ ఏపీకి వెళ్ళమంటే పని చేయాలని నిర్ణయించు కున్నా. ఇక్కడ బీజేపీ చేస్తున్న తెర వెనుక రాజకీయాలను తెలుసుకున్న. ప్రజలకు జరుగుతుంది అన్యాయం కాబట్టి... నేను ఇక్కడ పని చేయాలని అనుకున్న. ఇది వ్యక్తిగత నిర్ణయం కానే కాదు. నా వ్యక్తిగత నిర్ణయం అయితే... 2019 లోనే నిర్ణయం తీసుకున్న. ఈ నిర్ణయంతో నేను టా÷-గ్గ్గ÷ట్ అవుతా అని తెలుసు. నన్ను ఎటాక్ చేస్తారని తెలుసు. నా కుటుంబం నిట్ట నిలువునా చీలుతుంది అని తెలుసు. అయినా నేను తీసుకున్న నిర్ణయం ప్రజల కోసమే' అంటూ షర్మిల పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల (జా ÷ూరజీసపత్గి÷జీ) తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భారతీయ జనతా పార్టీలో జగన్ కీలుబొమ్మగా మారారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో బీజేపీకి ఒక్క ఎమ్మెల్యే లేరు, ఎంపీ లేరు కానీ ఇక్కడ బీజేపీ రాజ్యం ఏలుతోందని వైఎస్ షర్మిల ఆరోపించారు. తన స్వార్థం కోసం రాష్ట్రాన్ని పార్టీని బీజేపీ వద్ద జగన్ తాకట్టు పెట్టాడని విరుచుకుపడ్డారు.

తాలూకా మరూరు గ్రామానికి చెందిన సతీశ్, అనిత(43) దంపతులకు ఇద్దరు సంతానం. కుమారుడు నితిన్, ధను శ్రీ. నితిన్ కూలి పనులకు వెళ్తుండగా.. ధను శ్రీ(19) బీకాం రెండో సంవత్సరం చదువుతోంది. ఈక్రమంలో మారూరుకు పొరుగున ఉన్న హనగోడు గ్రామానికి చెందిన ఇతర మతస్తుడైన ఓయువకుడిని ధనుశ్రీ ప్రేమిస్తోంది. తాజాగా బుర్ఖా ధరించి ప్రేమించిన వ్యక్తితో రోడ్డుపై కనిపించింది. దీంతో నితిన్ తరుచూ ధనుశ్రీతో గొడవ పడేవాడు. అతనితో స్నేహం మానుకోవాలంటూ పలుమార్లు హెచ్చరించాడు. సోదరుడు హెచ్చరించినప్పటికీ ధనుశ్రీ ఆ వ్యక్తితో ప్రేమ వ్యవహారం కొనసాగించినట్లు సమాచారం. దీంతో చెల్లిని ఎలాగైనా చంపాలని అన్న నితిన్ భావించాడు. ఈ క్రమంలో బంధువులకు బాగా లేదంటూ నితిన్ తన బైక్‌పై తన సోదరి ధనుశ్రీని, తల్లి అనితను బయటకు తీసుకెళ్లాడు. ఊరి బయట ఉన్న చెరువు వద్ద ధనుశ్రీ ప్రేమ విషయమై వారి మధ్య మరోమారు గొడవ జరిగింది. పట్టరాని కోపంతో నితిన్ తన చెల్లి చేతులను టవల్‌తో కట్టేసి హున్‌సూర్‌కు సమీపంలోని మరూర్ సమీపంలో ఉన్న చెరువులోకి చెల్లి ధనుశ్రీని నెట్టాడు. కుమార్తెను కాపాడుకునేందుకు తల్లి అనిత కూడా చెరువులోకి దూకింది.దీంతో తల్లిని రక్షించేందుకు నితిన్ నీటిలోకి దూకాడు. కానీ తల్లీకూతురు నీళ్లలో మునిగి గల్లంతయ్యారు. దీంతో నితిన్ ఇంటికి వచ్చి తండ్రి సతీశ్‌కు జరిగిన విషయం తెలియజేశాడు. బుధవారం ఉదయాన్నే గ్రామస్తులు, ఫైర్ సిబ్బంది చెరువులో గాలించి అనిత, ధనుశ్రీ మృతదేహాలను బయటకు తీశారు. వీరిద్దరి మృతిపై హుణసూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. నితిన్‌ను అరెస్టు చేసి జైలుకు తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు ఆస్పత్రికి తరలించారు.

# కరీంనగర్ కాంగ్రెస్ నుంచి బరిలో నిలిచేదెవరు?

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 25: రాష్ట్రంలో అధికారాన్ని దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ.. ఎంపీ ఎన్నికల్లో సత్తా చాటడానికి వ్యూహలకు పదును పెడుతుంది. బలమైన అభ్యర్థులను బరిలోకి దింపి మెజారిటి స్థానాలను హస్తగతం చేసుకోవాలని మాస్టర్ ప్లాన్ వేస్తుంది. అయితే ఇప్పుడు బలమైన అభ్యర్థుల ఎంపిక కాంగ్రెస్ కు పెద్ద టాస్క్ గా మారింది. ఇంతకీ క్యూ లైన్ లో ఉన్న ఆశావహులెవరు? మరి కరీంనగర్, పెద్దపల్లి స్థానాల్లో కాంగ్రెస్ నుంచి బరిలో నిలిచేదెవరు?ఎంపీ ఎన్నికల్లో మెజరిటి స్థానాలను కైవసం చేసుకోవాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ.. బలమైన అభ్యర్థుల కోసం అన్వేషణ మొదలు పెట్టింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులు ఎవరనేది క్లారిటి రాలేదు. గత ఎన్నికల్లో మూడో స్థానానికి పరిమితమైన కాంగ్రెస్.. ఈసారి మొదటి స్థానాన్ని టార్గెట్ గా పెట్టుకుంది. అయితే పార్టీకి ఇప్పుడు కావాల్సినంత బలం ఉన్నా కూడా ఎంపీ అభ్యర్థుల విషయంలో మాత్రం తర్జనభర్జన పడుతుంది. బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు ఎవరనేది దాదాపుగా తెలిసి పోయినప్పటికి కాంగ్రెస్ ఎవరికి అవకాశం ఇస్తుందనే స్పష్టత ఆ పార్టీ శ్రేణుల్లో కనిపించడం లేదు.పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్లో 2009 తరువాత కాంగ్రెస్ విజయం సాధించలేదు.అప్పుడుఎంపీ అయిన వివేక్..ప్రస్తుతం చెన్నుర్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. గత ఎన్నికల్లో స్థానికంగా బలమైన అభ్యర్థులు లేరనే కారణంతో మాజీ మంత్రి అగం చంద్రశేఖర్ కు టిక్కెట్ ఇచ్చారు. అయితే ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో టిక్కెట్ ఇస్తే చాలు గెలుస్తమనే కాన్ఫిడెంట్ ఆ పార్టీ లీడర్లు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎస్సీ సామాజిక వర్గ లీడర్లంతా తమ అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలంటూ అధిష్టానాన్ని రిక్వెస్ట్ చేస్తున్నారు. మాజీ మంత్రిఅగం చంద్రశేఖర్ తో పాటుగా చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ కొడుకు వంశీ, మాజీ ఎమ్మెల్యే నల్లాలఓదెలు ఆశావాహుల లిస్టులో ఉన్నారు. వీరితో పాటుగా మాజీ ఎంపీ సుగుణ కుమారి కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తరనే ప్రచారం జరుగుతుంది. బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కాసీపేట లింగయ్య ఇటీవల రేవంత్ రెడ్డిని కలవడంతో.. అయన కాంగ్రెస్ టిక్కెట్ ఆశిస్తున్నారనే టాక్ మొదలైంది.ఇక కరీంనగర్ పార్లమెంట్ స్థానానికి పోటీ ఎక్కువగా కనిపిస్తుంది. ఇక్కడ బీఆర్ఎస్, బీజేపీలే కాదు.. ఆ పార్టీల అభ్యర్థులు బలంగా ఉన్నారు. వారిని నిలువరించాలంటే కాంగ్రెస్ బలమైన ఛరిష్మా కలిగిన లీడర్‌ను పోటీలో దింపాల్సి ఉంటుంది. కాంగ్రెస్ ఎంపీ టిక్కెట్ రేసులో ప్రధానంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేరు వినిపిస్తుంది. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, మాజి ఎమ్మెల్యే వెలిచాల జగపతి రావు తనయుడు వెలిచాల రాజేందర్ రావు ఎంపి రేసులో మేమున్నామంటున్నారట. మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనుబాబు సైతం పోటికి సై అంటున్నారట. వీరితో పాటుగా ఇటివల హుజురాబాద్ నుంచి పోటి చేసి ఓటమి పాలైన ప్రణవ్ బాబు, ఎమ్మెస్సార్ మనవడు రోహిత్ రావు,ఆశావాహుల లిస్టులో ఉన్నారు. అయితే వీరిలో అధిష్టానం ఎవరిని ఫైనల్ చేస్తుందో చూడాలి.పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లోనూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో నాలుగు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలున్నారు. దీంతో సునాయసంగా గెలువొచ్చు అని ఆశావాహులు లెక్కలు వేసుకుంటున్నారు. రెండు చోట్ల బీఆర్ఎస్, బీజేపీలకు బలమైన అభ్యర్థులున్నప్పటికీ.. కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరనేది ఆసక్తిగా మారింది. గత ఎన్నికల్లో ద్విముఖ పోటీ ఉంటే.. ఈసారి త్రిముఖ పోటీ నెలకొనే అవకాశం ఉంది.

# ఓదార్పులకు దూరంగా జగన్

### ఎవరు ఆందోళన చేసినా ఒక్కటే
### అంగన్‌వాడీల విషయంలోనూ అదే మంత్రం



అమరావతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 25: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బాగా ఇష్టమైన ఓదార్పు ఇప్పుడు కనిపించడం లేదు. తన రాజకీయ ప్రస్థానంలో అయన ఓదార్పు యాత్రలతో ప్రజల వద్దకు వెళ్లేవారు. ఇప్పుడు ఎవరు అపదలో ఉన్నా వారికి ఓదార్పు దక్కడం లేదు. అంగన్‌వాడీలు రెండునెలలుగా సమ్మెచేస్తున్నా కనీసం వారిని ఓదార్చలేదు. అలాగే అమరావతి రైతులను ఐదేళ్లుగా దూరం పెట్టారు. అమరావతి రైతుల నుంచే అయన ఓదార్పు మంత్రాన్ని పక్కన పెట్టారు. ఇప్పుడు ఎలాంటి విషయంలోనూ ఓదార్పును ప్రకటించడం లేదు. అలాగే ఎవరు ఎలాంటి అందోళనతో ఉన్నా అస్సలు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. పాదయాత్రతో అమరావతి ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకుని వెళ్లినా చడీచప్పుడు లేకుండా పోయింది. అంగన్‌వాడీలు, మున్సిపల్ సిబ్బంది, టీచర్ల ఆందోళన వంటి విషయాల్లో కూడా జగన్ న ఓరు మెదపలేదు. ఇప్పుడు ఆందోళనలపై ఎక్కడా స్పందించకుండా ఉన్నారు. ఎంపిలు, ఎమ్మెల్యేలు తమ టిక్కెట్ల విషయంలో ఆందోళన చెందుతున్నా వారికి ఊరట దక్కడం లేదు. వారు కలని తమ గోడు చెప్పుకుందామనుకున్నా..వారికి ఓదార్పు దక్కడం లేదు. ఆందోళన చేసిచేసిఅమరావతి రైతులకు కూడా నీరసం వచ్చేలా చేయడంలో జగగన్ విజయం సాధించాలరనే చెప్పాలి. మొత్తంగా నాలుగున్నరేళుగా రాజధాని అన్నది లేకుండా చేసుకున్న ఘనత జగన్‌కే దక్కుతుంది. ఇకపోతే సమస్య ఏదైనా ప్రజలు ఆందోళన చేస్తున్నా వారిని పలకరించి ఓదార్చడం లేదు. ఇందుకు తాజాగా ఉద్యోగుల అందోళనను కూడా చూడవచ్చు. అమరావతి విషయంలో జగన్ ధోరణి ఇందుకు విరుద్ధంగా ఉంది. గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రతిరోజూ తన క్యాంప్ కార్యాలయంలో ప్రజలను కలిసి విజ్ఞప్తులు స్వీకరించేవారు. అయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి ఇందుకు పూర్తి భిన్నంగా పాలనా వ్యవహార శైలి సాగింది. తనకు నచ్చిన లేదా అవసరమైన అతి కొద్దిమంది వ్యక్తులను మినహా ఎవరినీ అయన కలవరన్న విమర్శలు ఉన్నాయి. రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులతోపాటు ఇతర వర్గాల ప్రజలు అందోళన బాట పట్టినా జగన్మోహన్ రెడ్డి చలించ లేదు. వారిని కలసి ఓదార్చ లేదు. రైతులకు అపాయింట్‌మెంట్ ఇవ్వడానికి కూడా అయన ముందుకు రాలేదు. రైతులకు ఏమి కావాలో కనుక్కుని సమస్య పరిష్కరించండని కూడా అనలేదు. వారిని పెయిడ్ ఆర్టిస్టులుగానే చూశారు. రాజధాని విషయమై ప్రజలలో గందరగోళం నెలకొన్నప్పటికీ ఈ విషయంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తాను పట్టిన రాజధానికి మూడు పట్టణాలు అన్న తీరులో కాలం గడిపారు. రైతులను చంద్రబాబు పెయిడ్ ఆర్టిస్టులుగా గుర్తించడం వల్లనే ఈ సమస్య వచ్చింది. మొత్తంగా సిఎం అయ్యాక జగన్ వైఖరి చాలా మందికి ఆశ్చర్యం కలిగిస్తున్నది. అంగన్‌వాడీలను ఉద్యోగాల నుంచి తొలగించమని ఆదేశాలు ఇచ్చారే తప్ప పిలిచి మాట్లాడా లని ఎక్కడా చెప్పలేదు. తమ ఆవేదనను ఎవరికి చెప్పుకోవాలో తెలియక అనేకవర్గావారు మదనపడు తున్నారు. జరుగుతున్న వ్యవహారమంతా ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడుపై కోపంతో అన్నది స్పష్టంగా తెలుసుకోవచ్చు. మొత్తంగా ఏపీలో రాజధాని మార్పుపై ఆందోళనలు జరిగినా.. ఏమీ చేయలేక పోయారన్న ధీమాలో సిఎం జగన్ ఉన్నారు. రాజధానిని మార్చడాన్ని సిఎం జగన్ చాలా సులువైన విషయంగా పరిగణించారు. అందుకే తాజాగా అంగన్‌వాడీలు కూడా డీలాపడేలా చేస్తున్నారు.

# పోలీసులు అదుపులో శివబాలకృష్ణ

### స్వాధీనం చేసుకున్న ఆస్తుల వివరాలు వెల్లడి

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి : ఆదాయానికి మించి ఆస్తుల కేసులో హెచ్ఎండీ మాజీ డైరెక్టర్, రేరా కార్యదర్శి శివబాలకృష్ణను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం బాలకృష్ణ ఇంట్లో సోదాలు నిర్వహించిన ఏసీబీ అధికారులు భారీగా నగదు, విలువైన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో బాలకృష్ణ ఇంట్లో పట్టుబడ్డ ఆస్తుల వివరాలను ఏసీబీ అధికారులు అధికారికంగా ప్రకటించారు. గురువారం ఏబీసీ అధికారులు మీడియాతో మాట్లాడుతూ... బాలకృష్ణ ఆస్తులకు సంబంధించి వివరాలను తెలియజేశారు. బాలకృష్ణ ఇంటితో పాటు 16 ప్రదేశాల్లో సోదాలు చేశామని తెలిపారు. నిందితుడు బాలకృష్ణపై 13 (1) (బీ) , 13(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. బాలకృష్ణ ఇంటితో పాటు, బంధువులు, సహచురుల ఇళ్లల్లో సోదాలు చేశామన్నారు. బాలకృష్ణ ఇంట్లో 99.60 లక్షలు నగదు సీజ్ చేశామమని.. బంగారం 1988 గ్రాములు, సిల్వర్ 6 కేజీలు సీజ్ చేసినట్లు చెప్పారు. 8.26 కోట్లు రూపాయలు విలువైన ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. సీజ్ చేసిన ఆస్తుల విలువ మార్కెట్ వ్యాల్యూలో ఇంకా ఎక్కువ ఉంటుందని తెలిపారు. మిగిలిన బినామీలపై విచారణ చేయాల్సి ఉందని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

# జగన్‌ను వెంటాడడమే కాంగ్రెస్ లక్ష్యం

### షర్మిల విమర్శలపై ఘాటుగా స్పందించిన సజ్జల

అమరావతి, : వైఎస్ కుటుంబాన్ని దెబ్బతీసేందుకు చేస్తున్న కుట్రలో భాగంగానే ఇప్పుడు జగన్‌ను కాంగ్రెస్ అన్ని రకాలుగా వెంటాడుతోందని ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి అన్నారు. జగన్‌ను ఓదార్పు యాత్ర నుంచే టార్గెట్ చేసిందని గుర్తు చేశారు. ఇప్పుడు చంద్రబాబు స్క్రిప్టు, కాంగ్రెస్ డైరెక్షన్‌లో షర్మిల పనిచేస్తోందని అన్నారు. సీఎం జగన్ పై ఏపీసీసీ చీఫ్ షర్మిల చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వ సజ్జల రామకృష్ణా రెడ్డి కౌంటర్ ఇచ్చారు. 'అమెకు పదవులు ఇవ్వకపోవడమే చేసిన అన్యాయమా.?' అంటూ ప్రశ్నించారు. షర్మిల మాట్లాడిన ప్రతి మాటకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని.. అమె పొంతన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. షర్మిలకు ఏం అన్యాయం జరిగిందో చెప్పాలన్నారు. ఏపీ రాజకీయాలపై అమెకు అవగాహన లేదు. వైఎస్ఆర్టీపీలో షర్మిలతో పాటు చాలా మంది తిరిగారు. షర్మిలకు చంద్రబాబు స్క్రిప్ట్ రాయించారేమో.? అందులో ఏముందో చూడకుండా అమె బట్టీ పట్టారు. జగన్ ఓదార్పు యాత్ర చేపడితే కాంగ్రెస్ ఎంత వేధించిందో అందరికీ తెలుసు. అలాంటి కాంగ్రెస్ పార్టీతో షర్మిల కలవడం విచిత్రంగా ఉందని అంటూ ధ్వజమెత్తారు. గురువారం నాడు తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణలో షర్మిల కోసం పనిచేసిన వాళ్లకు ఏం న్యాయం చేశారని ప్రశ్నించారు. గతంలో జగన్ ఓదార్పు యాత్రను అణచివేయాలని... కాంగ్రెస్ ప్రయత్నించింది నిజం కాదా అని నిలదీశారు. జగన్ అంతు చూడాలని కాంగ్రెస్ ప్రయత్నించలేదా.. ఇది షర్మిలకు కనపడలేదా అని ప్రశ్నించారు. వైఎస్సార్ ఆశయాలు నెరవేరలేదని షర్మిల అంటున్నారన్నారు. వైఎస్సార్ కూతురు, జగన్ చెల్లి అనే ఆ ఒక్క కారణంతోనే.. కాంగ్రెస్ షర్మిలకు ఏపీసీసీ బాధ్యతలు అప్పజెప్పిందని తెలిపారు. బాధ్యతలు తీసుకున్న రోజు నుంచి వైసీపీపై షర్మిల దాడి చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను తిట్టిన షర్మిల.. ఇప్పుడు అదే పార్టీలో ఎలా చేరారని నిలదీశారు. షర్మిలకు అన్యాయం జరిగి ఉంటే.. ఏమి ఆశించి జగన్ కోసం తిరిగారో చెప్పాలన్నారు. షర్మిల ప్రతి వ్యాఖ్యకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. రాజ్యసభ మూడు స్థానాలు వైసీపీకే వస్తాయని సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. షర్మిల హఠాత్తుగా ఏపీలో అడుగుపెట్టారు. రావటమే మాపై వ్యంగ్యాస్త్రాలు వేస్తున్నారు.

# ఇక బాలక్ రామ్

లక్నో, : అయోధ్య వాసుల ఐదు శతాబ్దాల కల, కోట్లాది మంది రామ భక్తుల స్వప్నం ఎట్టకేలకు సాకారమైంది. అయోధ్యలో రామజన్మభూమిలో నూతనంగా నిర్మించిన ఆలయంలో జనవరి 22న బాల రాముడిని ప్రాణ ప్రతిష్ట చేశారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా గర్భగుడిలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట జరిగింది. ఈ వేడుక అనంతరం బాల రాముడి దివ్య రూపాన్ని దర్శించుకుని యావత్ దేశం పులకించింది. అయితే ఆలయంలో నూతనంగా ప్రతిష్టించిన రామ్‌లల్లాను ఇకపై 'బాలక్ రామ్'గా పిలవనున్నారు. ఈమేరకు ట్రస్టీ పూజారి అరుణ్ దీక్షిత్ వెల్లడించారు. మందిరంలో రాముడు పసి బాలుడిగా భక్తులకు దర్శనమిస్తున్నాడు. అందుకే రామచంద్రమూర్తి పేరును బాలక్ రామ్‌గా పిలవాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఇక బాల రాముడి దివ్య దర్శనానికి మంగళవారం నుంచి సామాన్యులను కూడా అనుమతిస్తున్నారు.



కరోనా కల్లోలంలో విశ్వమానవాళి జీవన శైలిలో పలు అనివార్య మార్పులు చోటు చేసుకున్నాయి. లాక్‌డౌన్లు, క్వారంటైన్లు, భౌతిక దూరాలు, పరిశుభ్రత పాఠాలు, ఆన్‌లైన్ విద్యా బోధనలు, వర్క్‌ఫ్రమ్ హోం, ఆన్‌లైన్ జూమ్ సమావేశాలు మానవ జీవితంలో ప్రవేశించాయి. విద్యాలయాల మూసివేత, ఆన్‌లైన్ చదువులతో విద్యార్థి లోకం చేతికి సెల్‌ఫోన్ తనంత తానే వచ్చి పడింది. స్మార్ట్‌ఫోన్ అలవాటు కూడా లేని యువత అరచేతిలో వైకుంఠం వెలసింది. చరవాణి చమత్కారాలకు (మిత్రులతో ఛాటింగ్, వీడియోలు, గేమ్స్, సామాజిక మాధ్యమాలు లాంటివి) పిల్లల నుండి పెద్దల వరకు అన్ని వర్గాల ప్రజలు అబ్బురపడడం, మొబైల్ అలవాటుకు బానిసలు కావడం మనకు తెలియకుండానే జరిగిపోయింది. ముఖ్యంగా పాఠశాల విద్యార్థుల చేతికి స్మార్ట్‌ఫోన్ చేరడంతో ఆ చిన్నారులకు ఫోన్ వినియోగం దురలవాటుగా కూడా మారిందని తల్లిదండ్రులు ఆందోళనపడే వరకు పరిస్థితులు దిగజారడం ప్రమాద హెచ్చరికగా గుర్తించాలని నిపుణులు సూచిస్తున్నారు. భారత యువతలో మొబైల్ అలవాటు పట్ల దేశ వ్యాప్తంగా సర్వే నిర్వహించిన 'లోకల్ సర్కిల్స్' స్వచ్ఛంద సంస్థ విడుదల చేసిన తాజా నివేదిక పలు ఆసక్తికర విషయాలను వెల్లడించింది. పట్టణ ప్రాంత పిల్లలు, కౌమార దశ యువత (917 ఏండ్ల లోపు) లో దాదాపు 40% మంది స్మార్ట్‌ఫోన్ వినియోగాలకు బానిసలుగా మారారని తల్లిదండ్రులు వెల్లడిస్తున్నారు. 9 -13 ఏండ్ల పిల్లలు ప్రతి రోజు అధిక సమయం స్మార్ట్‌ఫోన్ వాడుతున్నట్లు 55 % పట్టణ తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. 13-17 ఏండ్ల లోపు యువత సమయం దొరికిన ప్రతి క్షణం ఫోన్‌లో దూరుతున్నట్లు 71% పేరెంట్స్ భయపడుతూ విచారం వ్యక్తం వివరిస్తున్నారు. స్మార్ట్‌ఫోన్ నీలి తెరల్లో మునిగిన యువత తమ లక్ష్యాలను, విద్యను మరిచి దారి తప్పే పరిస్థితులు దాపురించాయి. 9 ఏండ్ల చిన్నారులు కూడా సామాజిక మాధ్యమాల్లో దూరడం పరిస్థితుల తీవ్రతను తెలియజేస్తున్నది. అధిక సమయం ఫోన్ వినియోగాలతో యువతలో నిద్ర లేమి, చికాకు, ఒత్తిడి, నిరాశ, ఆందోళన, ఆత్మవిశ్వాస లోపం, ఏకాగ్రత సడలడం లాంటి పలు శారీరక, మానసిక అనారోగ్యాలు కలుగుతున్నాయి. సోషల్ మీడియా అకౌంట్ ఓపెన్ చేయడానికి కనీస వయసు 13 ఏండ్లు ఉంటున్నదని, దీనిని కనీసం 16 ఏండ్లకు పెంచాలని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. యువకులు, పెద్దలు రోజుకు 150 సార్ల వరకు ఫోన్లను ఓపెన్ చేస్తున్నారని, రానున్న రోజుల్లో సోషల్ మీడియా అడిక్షన్ (సామాజిక మాధ్యమ దురలవాటు) సంక్షోభం రావచ్చని తెలుపుతున్నారు. యూ ట్యూబ్, వాట్సప్, ఫేస్ బుక్, ట్విట్టర్, స్నాప్ షాట్, ఇన్‌స్టాగ్రామ్, డిస్కార్డ్ లాంటి పదాలు పిల్లల నోట్లో ఊత పదాలుగా నానడం వింటున్నాం. సామాజిక మాధ్యమాల వినియోగానికి కనీస వయస్సును 13 నుంచి 15 ఏండ్ల వరకు పెంచడానికి ప్రభుత్వాలు నిబంధనలు తేవాలని 82% తల్లిదండ్రులు కోరుతున్నారు. పట్టణ ప్రాంత పిల్లలు, కౌమార దశ యువత (917 ఏండ్ల లోపు) లో దాదాపు 40% మంది స్మార్ట్‌ఫోన్ వినియోగాలకు బానిసలుగా మారారని తల్లిదండ్రులు వెల్లడిస్తున్నారు. 9 -13 ఏండ్ల పిల్లలు ప్రతి రోజు అధిక సమయం స్మార్ట్‌ఫోన్ వాడుతున్నట్లు 55 % పట్టణ తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. 13-17 ఏండ్ల లోపు యువత సమయం దొరికిన ప్రతి క్షణం ఫోన్‌లో దూరుతున్నట్లు 71% పేరెంట్స్ భయపడుతూ విచారం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు(13-17 ఏండ్ల) రోజుకు 3 గంటలకు పైగా స్మార్ట్ ఫోన్లను వినియోగిస్తున్నారని 62% పేరెంట్స్ పరిస్థితులు దాపురించాయి. 9 ఏండ్ల చిన్నారులు కూడా సామాజిక మాధ్యమాల్లో దూరడం పరిస్థితుల తీవ్రతను తెలియజేస్తున్నది. 13-17 ఏండ్ల యువత ఫోన్ దురవాటుకు లోనైనారని 80 %, 09-13 ఏండ్ల లోపు పిల్లలు 87 శాతం స్మార్ట్ ఫోన్ దురలవాట్లకు లోనవుతున్నారని తల్లిదం డ్రులు అభిప్రాయపడుతున్నారు. ఫోన్ దురలవాటుకు కారణాలుగా ఇంట్లో ఒకటి కన్న ఎక్కువ ఫోన్లు ఉండడంతో పాటు ట్యాబ్‌ల సులభ అందుబాటు, సహచరుల ప్రభావం, ఆన్ పాఠాల కొనసాగింపు, తల్లిదండ్రులు కూడా ఫోన్ దురలవాట్లకు గురికావడం లాంటివి గుర్తించబడ్డాయి. దేశ వ్యాప్తంగా 287 జిల్లాల్లో 65,000 మంది పౌరులను (67 శాతం పురుషులు, 33 శాతం మహిళలు) అభిప్రాయాలను సర్వేలో పొందుపరిచారు. లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో 51 శాతం మెట్రో నగరాల పౌరులు, 37 శాతం 2- టైయర్ జిల్లాలు, 12 శాతం 3- టైయర్ జిల్లాలు తీసుకోవడం జరిగింది. నేటి స్మార్ట్‌ఫోన్ భూమిని కుగ్రామంగా మార్చి దూరాలను చెరిపేసింది. ఇంటర్‌నెట్ విప్లవం డిజిటల్ వెలుగులను చిమ్ముతోంది. గూగుల్ ఒడి సమస్త జ్ఞాన బాంఢాగారంగా మారిపోయింది. విజ్ఞాన వినోదాల రుచులతో పాటు అభ్యంతరకర, అశ్లీల వీడియోలు/ ఫోటోలు అడిగిందే తడవుగా చక్కర్లు కొడుతున్నాయి. నేటి స్మార్ట్‌ఫోన్ ఉపకరణం మనిషికి వరంగానే కాకుండా శాపంగా కూడా మారుతున్నది. ముఖ్యంగా నేటి చిన్నారులు ఫోన్/ ట్యాబ్ దుర్వినియోగంతో శారీరక మానసిక రుగ్మతలతో బతుకులను విచ్ఛిన్నం చేసుకునే దుస్థితి దాపురించింది. పిల్లలకు ఫోన్ వాడకాన్ని క్రమబద్ధం చేయడం, క్రమశిక్షణను నేర్పడమనే గురుతర బాధ్యత తల్లిదండ్రుల మీదనే అధికంగా ఉంటుందని నమ్మాలి. స్మార్ట్ ఫోన్‌ను స్మార్ట్ అవసరాలకు మాత్రమే వాడే దిశలో నేటి చిన్నారులకు నచ్చజెప్పాలి.

కొత్తదనం లేదన్నారు. చంద్రబాబు మాట్లాడిన మాటలనే షర్మిల మాట్లాడుతున్నారన్నారు. ప్రత్యేక హోదా తాకట్టు పెట్టింది చంద్రబాబే అని ఆరోపించారు. కేంద్రానికి కేవలం అంశాల వారీగానే మద్దతు ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డే.. ప్రధాని మోడిని కలిశారన్నారు. ఫెడరల్ వ్యవస్థలో కేంద్ర రాష్ట్రాలు కోఆర్డినేషన్‌తో వెళ్లాలని అన్నారు. తాము మూడు రాజధానులకి మద్దతు ఇస్తే.. బీజేపీ అమరావతికి జై కొడుతోందన్నారు. ప్రతిపక్షాలకు అధికారం కావాలి... తమకు సంక్షేమం కావాలన్నారు. ప్రజలు ఏదీ మరిచిపోరని... మరో డెబ్బై రోజుల్లో ప్రజలే సమాధానం చెబుతారన్నారు. చంద్రబాబు, జగన్ పాలనలో ఎవరి పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని ప్రశ్నించారు. మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు స్వయంగా రాజీనామా ఇచ్చారన్నారు. స్పీకర్ ఫార్మాట్‌లో లెటర్ రాసి స్పీకర్‌ను కలిసే రాజీనామా విషయం చెప్పారన్నారు. ఆయన స్వలాభం కోసం రాజీనామా చేశారా?.. దానిని తమపై అపాదిస్తే ఎలా? అంటూ మండిపడ్డారు. లోకేష్ ఖాళీగా ఉండి ట్వీట్లు పెడుతున్నారని మండిపడ్డారు. 70 రోజుల్లో ఎవరు మ్యాకప్పో.. ఎవరు ప్యాకప్పో తెలుస్తుందన్నారు. పాదయాత్ర చేసిన లోకేష్ శ్రీకాకుళం రాకుండానే ప్యాకప్ అయిపోయారని మంత్రి బొత్స సత్యనారాయణ ఎద్దేవా చేశారు. త్వరలో పార్టీ కీలక సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు ఏ విధంగా సంక్షేమం అదించాం... ఎన్నికలకు ఎలా సిద్ధమవ్వాలనే దానిపై కార్యకర్తలకు ఈ సమావేశంలో దిశా నిర్దేశర చేయనున్నట్లు మంత్రి బొత్స తెలిపారు.

# హామీల అమలుకు కదులుతున్న సర్కార్

## మెగా డీఎస్సీ నిర్వహణ కోసం కసరత్తు
## పార్లమెంట్ ఎన్నికల్లోపే నోటిఫికేషన్

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 25: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీకి సిఎం రేవంత్ రెడ్డి వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఓ వైపు ఆరు గ్యారెంటీల అమలుపైనా కసరత్తు సాగుతోంది. ఇప్పటికే మూసేసిన పాఠశాలలను తెవాలని సిఎం రేవంత్ ఆదేశించారు., ఇందుకోసం మెగా డిఎస్సీ నిర్వహించాలని కూడా ఆదేశించారు. ఈక్రమంలో తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ముందడుగు పడింది. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు డీఎస్సీ అనుబంధ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఈమేరకు పదవీ విరమణ చేయనున్న ఉపాధ్యాయుల వివరాలు సేకరిస్తోంది. ఈ సంవత్సరం మొత్తం 3,800 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు పదవీ విరమణ చేయనున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి వీరంతా 2021లోనే పదవీ విరమణ చేయాల్సి ఉండగా.. అప్పటి కేసీఆర్ ప్రభుత్వం రిటైర్‌మెంట్ వయసును మూడేళ్లు పెంచిన నేపథ్యంలో ఇప్పటి వరకు పనిచేస్తున్నారు. మార్చి నెలాఖరు నుంచి పదవీ విరమణలు ప్రారంభం కానున్నాయి. కొత్తగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాల్సి ఉండటంతో పాఠశాల విద్యాశాఖ అయా గణాంకాలను సేకరించింది. గతేడాది ఆగస్టులో5,089 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ ఖాళీల సంఖ్యను పెంచి 'మెగా డీఎస్సీ' చేపట్టాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే పాత నోటిఫికేషన్‌కు సుమారు మరో 5 వేల ఖాళీలను కలిపి అనుబంధ నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేలోపు అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయాలని భావిస్తున్నారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు బోధించేందుకు దాదాపు 1,500 స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టులను కూడా భర్తీ చేయాలని అనుకుంటున్నారు. ఇప్పటికే పనిచేస్తున్న వారికి పదోన్నతులు తదితర వాటిపై ప్రభుత్వం నుంచి తుది నిర్ణయం రావాల్సి ఉంది. మొత్తానికి ముఖ్యమంత్రి వద్ద మరోసారి చర్చించి తుది ఆమోదం పొందాల్సి ఉందని.. తాము అంతా సిద్ధం చేసి ఉంచామని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఏడాది అత్యధికంగా హైదరాబాద్‌లో 370 మంది టీచర్లు రిటైర్ కానున్నారు. మేడ్చల్‌లో-260, ఖమ్మం-240, రంగారెడ్డి 210, సంగారెడ్డి-200, నిజామాబా ద్‌లో-190 మంది ఉన్నారు. అతి తక్కువగా నారాయణపేటలో 40 మంది రిటైర్ కానున్నారు. రాష్ట్రంలో మొత్తం మంజూరైన ఉపాధ్యాయ పోస్టులు 1.22 లక్షలు కాగా... ప్రస్తుతం 1.03 లక్షల మంది పనిచేస్తున్నారు. అంటే పనిచేస్తున్న వారిలో ఈ సంవత్సరం 3.7 శాతం మంది రిటైర్ కానునున్నారు. మార్చి నెలాఖరులో 360 మంది పదవీ విరమణ చేయనుండగా.. జూన్‌లో అత్యధికంగా 700 మంది విశ్రాంత ఉపాధ్యాయులుగా మారనున్నారు. పదవీ విరమణ చేయనున్న మొత్తం ఉపాధ్యాయుల్లో 80 శాతానికిపైగా పురుషులే ఉన్నారు. ఇప్పుడు రిటైర్ అవుతున్నవారంతా 30 సంవత్సరాల కిత్రం నియమితులైనవారే ఉన్నారు.

# జాడలేని మామిడి పూత



సత్తుపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 25: వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు, అధిక వర్షాలు, చలి తీవ్రత, పొగమంచు ప్రభావం మామిడి పూతపై తీవ్రంగా పడింది. ఏటా నవంబర్, డిసెంబర్ నెలల్లో మామిడి తోటలు పూతతో నిండిపోవడంతోపాటు సంక్రాంతి పండుగలోపే పిందెలు కాసి కళకళలాడేవి. కానీ.. ఈ ఏడాది పండుగ పోయినా పూత జాడ కనిపించడం లేదు. తోటలోని ఏ చెట్టు చూసినా కొత్త ఇగురు, పూత లేకపోవడంతో వెలవెలబోయి కనిపిస్తున్నాయి. జిల్లాలో పరిస్థితి ఇలాగే ఉంటే మామిడి పంట దిగుబడి ప్రశ్నార్థకంగా మారనున్నది.

33 వేల ఎకరాల్లో మామిడి సాగు: జిల్లాలో 33 వేల ఎకరాల్లో మామిడి తోటలను రైతులు సాగు చేస్తున్నారు. సాధారణంగా మామిడి చెట్లకు ఎలాంటి సస్యరక్షణ చర్యలు చేపట్టకుండానే సీజన్ వచ్చిందంటే విరగబూస్తాయి. అలాంటిది.. ఉద్యాన శాఖ అధికారుల సూచన మేరకు ఈ ఏడాది తోటల్లో అనేక సస్యరక్షణ చర్యలు చేపట్టినా పూత కనిపించడం లేదని పలువురు రైతులు దిగులు చెందుతున్నారు. ఏటా మామిడి వ్యాపారులు పూత దశలోనే తోటలను కొనుగోలు చేస్తారు. ఈ ఏడాది పూత సరిగా రాకపోవడంతో తోటల కొనుగోలుకు వ్యాపారులు ముందుకు రావడంలేదు. దీంతో మామిడి రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఎకరాకు రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు పెట్టుబడి: మామిడి తోటలో ఎకరాకు దాదాపు 100 నుంచి 150 వరకు మొక్కలు నాటుతున్నారు. వీటిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ.. పంట చేతికొచ్చే సమయానికి రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు పెట్టుబడికి ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. అయితే తోటల్లో వందల సంఖ్యలో చెట్లు ఉన్నప్పటికీ ఒకటి, రెండు చెట్లకు మాత్రమే పూత పూస్తున్నదని, ప్రస్తుత పరిస్థితుల్లో పూత పరిస్థితిని చూస్తే ఈ ఏడాది పెట్టిన పెట్టుబడి కూడా చేతికి వస్తుందో.. లేదోనని.. రైతులు దిగులు చెందుతున్నారు. సాధారణంగా నవంబర్, డిసెంబర్ నెలల్లోనే పూతకొచ్చి జనవరి మాసంలో చిరు దశలో పిందెలు చేతికొస్తాయి. ఉగాది నాటికి అశించిన స్థాయిలో పంట దిగుబడి ఉంటుంది. కానీ.. ప్రస్తుత పరిస్థితి అందుకు భిన్నంగా ఉన్నది. ఉద్యాన శాఖ అధికారులు మామిడి తోటలను సందర్శించి.. ఎలాంటి చర్యలు తీసుకుంటే పూత పరిస్థితి మెరుగవుతుందో అవగాహన కల్పించాలని రైతులు కోరుతున్నారు.

# హైకోర్టుకు వంద ఎకరాలు ఎలా ఇస్తారు

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 25: హైకోర్టు నూతన భవన నిర్మాణానికి కాంగ్రెస్ సర్కార్ స్థలం కేటాయించడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ తప్పుపట్టారు. హైకోర్టు భవన నిర్మాణానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తుండటంపై కేటీఆర్ స్పందించారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. మేము సచివాలయం కడితే అభ్యంతరం చెప్పారు. కొత్త అసెంబ్లీ కడతామంటే వద్దు అన్నారు. కానీ వాళ్లు వంద ఎకరాల్లో హైకోర్టు కడతామని అంటున్నారు. మరి దీన్ని ఏమంటారు. ప్రభుత్వం వద్ద నిధులు లేవు అంటున్నారు... మరి సీఎంకు కొత్త క్యాంప్ కార్యాలయం కడుతున్నారు.. అవసరమా? అంటూ ప్రశ్నలు సధించారు. సీఎంలు మారినప్పుడల్లా కొత్త క్యాంప్ కార్యాలయాలు కడతారా అని నిలదీశారు. రైతు భరోసా ఇస్తున్నట్లు రేవంత్ రెడ్డి దావోస్‌లో పచ్చి అబద్ధం చెప్పారని మండిపడ్డారు. అబద్ధం చెప్పిన సీఎం తెలంగాణ రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రేపు కేసీఆర్ పార్లమెంటరీ సమావేశం పెట్టారని.. గాయం తర్వాత కేసీఆర్ మొదటి సమావేశం నిర్వహిస్తున్నారన్నారు. 27 తెలంగాణ భవన్‌లో మైనార్టీ సెల్ సమావేశం ఉంటుందన్నారు. శనివారం నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్ష సమావేశాలు ఉంటాయన్నారు. గ్రామ పంచాయితీ భవనాలు ప్రారంభం చేయకుండా ప్రభుత్వం అపుతోందని మండిపడ్డారు. సర్పంచ్‌ల మనోభావాలను దెబ్బ తీస్తోందన్నారు. దమ్ముంటే ఎన్నికలు పెట్టాలని లేదంటే ఉన్న సర్పంచ్‌లకు పొడిగింపు ఇవ్వాలన్నారు. 80 శాతం బీఆర్ఎస్ సర్పంచ్‌లే ఉన్నారని ప్రభుత్వం దురాలోచనలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దౌల్తాబాద్ మండల సర్వసభ్య సమావేశంలో సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి ఏ హోదాలో కూర్చున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వానికి సలహాదారులు ఉండొద్దని గతంలో కోర్టుకు వెళ్లిందే రేవంత్ రెడ్డి అని గుర్తుచేశారు. మున్సిపాలిటీల్లో అవిశ్వాసాలు పెట్టిన చోట విప్ జారీ చేశామని.. విప్ ధిక్కరిస్తే చర్యలు తప్పవని కేటీఆర్ హెచ్చరించారు. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడుతామని మంత్రులు అంటున్నారు. లేని రైతు భరోసా గురించి మాట్లాడడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే. రేవంత్ రెడ్డి 45 రోజుల్లో సాధించింది ఢిల్లీ పర్యటనలు మాత్రమే. తెలంగాణ పరిపాలన ఢిల్లీ నుంచి జరుగుతుంది. సీఎంకు కొత్త క్యాంపు కార్యాలయం ఎందుకో ప్రజలకు చెప్పాలి. ప్రభుత్వాన్ని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు అమలు చేసేలా వెంటపడుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎంపీ స్థానాల వారిగా నిర్వహించిన సమావేశాలు విజయవంతం అయ్యాయని కేటీఆర్ తెలిపారు. పార్లమెంట్ నియోజకవర్గాల సన్నాహక సమావేశాల్లో కార్యకర్తలు మంచి ఫీడ్ బ్యాక్ ఇచ్చారు. త్వరలో 30 వేల మంది సోషల్ మీడియా కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తాం. స్వల్ప ఓట్ల తేడాతో 14 అసెంబ్లీ స్థానాలను కోల్పోయాం. కాంగ్రెస్ ప్రభుత్వంపై స్వల్ప కాలంలోనే తీవ్ర వ్యతిరేకత వచ్చింది. కాంగ్రెస్ చెప్పిన మాటలను ప్రతిపక్షంగా గుర్తు చేస్తున్నాం. కేసీఆర్‌పై కుట్ర పన్నేందుకు 2 జాతీయ పార్టీలు ఏకమయ్యాయి. అందులో భాగంగానే ఆదానీతో రేవంత్ రెడ్డి జత కట్టారు. ఆదానీ సంస్థలతో ఇప్పుడు ఎలా ఒప్పందాలు చేసుకున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. దుబాయ్ జైల్లో మగ్గుతున్న నలుగురు సిరిసిల్ల వాసులు త్వరలో విడుదలవుతారని కేటీఆర్ తెలిపారు. 2009 నుంచి వారి విడుదల కోసం ప్రయత్నిస్తున్నాను. 17 ఏండ్ల తర్వాత నలుగురు సిరిసిల్ల వాసులు వస్తున్నారని చెప్పారు. గజ్వేల్‌లో గెలిచిన కేసీఆర్ ఇప్పటికీ వరకు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేదు. కొద్దిరోజుల క్రితం ఫాంహౌస్ బాత్రూమ్‌లో కేసీఆర్ జారి పడటమే అందుకు ప్రధాన కారణం. అనారోగ్యం కారణంగా ఇప్పటి వరకు కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేదు. త్వరలోనే కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. అందుకోసం మంచి ముహూర్తం చూసి తేదీ నిర్ణయిస్తారని వెల్లడించారు. త్వరలో కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకార తేదీ ఉంటుందని ప్రకటించారు. అలాగే ఫిబ్రవరి 17న తన బర్త్ డే రోజున కేసీఆర్ తెలంగాణ భవన్‌కు వస్తారని కేటీఆర్ వెల్లడించారు. ఎంపీలుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు పోటీ చేస్తారంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వార్తలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్లారిటీ ఇచ్చారు. అదంతా ఫేక్ అని.. ఇందులో ఎలాంటి వాస్తవం లేదని కేటీఆర్ కొట్టిపారేశారు. తమకైతే ఎంపీగా పోటీ చేసే ఆసక్తి లేదని కుండబద్దలు కొట్టేశారు. కేసీఆర్ పోటీ విషయంపై మాత్రం క్లారిటీ ఇవ్వలేదు.

# జయజయహే తెలంగాణ

హైదరాబాద్, : ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే వేడుకలకు తెలంగాణ కనువిందు చేసేందుకు సిద్ధమవుతుంది. దాదాపు మూడేళ్ల తరువాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకోవడంతో తెలంగాణ శకటం గణతంత్ర వేడుకల్లో ప్రదర్శనకు రాబోతోంది. 'జయ జయహే తెలంగాణ' అని శకటానికి పేరు పెట్టారు. ప్రజాకవి అందెశ్రీ రాసిన ఈ పాట తెలంగాణ ఉద్యమం సమయంలో మరింత జోష్ నింపింది. సుమారు మూడేళ్ల తర్వాత తెలంగాణ శకటం గణతంత్ర వేడుకల్లో ప్రదర్శనకు రాబోతుండటంతో థీమ్ కూడా ఇప్పుడు మరింత ఆసక్తికరంగా మారింది. ఈనెల 26న ఢిల్లీ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కర్తవ్యపథ్‌లో వికసిత్ భారత్ థీమ్‌లో భాగంగా తెలంగాణ శకటాన్ని ప్రదర్శించబోతున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యాక కేవలం 2015, 2020 సంవత్సరాల్లో మాత్రమే ఈ వేడుకల్లో పాల్గొంది. ప్రజల హక్కులు, ప్రజాస్వామ్య విలువలు కాపాడే దిశగా తెలంగాణ సాయుధ పోరాటం జరిగిన సంగతి తెలిసిందే. ఈ పోరాటం.. దేశ ప్రజాస్వామ పరిరక్షణలో భాగమనే చరిత్రను శకటం ద్వారా తెలంగాణ ప్రభుత్వం ప్రదర్శించబోతున్నట్లు తెలుస్తోంది. ఉద్యమ నేపథ్యం నుంచి అభివృద్ధి వైపు తెలంగాణ ఎలా అడుగులు వేస్తుందో కూడా శకటం ద్వారా సర్కారు చూపించనున్నారు. అనాటి నిరంకుశ పాలన, తెలంగాణ ఆడ బిడ్డలకు జరిగిన అవమానాల గాథల నుంచి స్వరాష్ట్రం కోసం పుట్టిన ఉద్యమ తీరును దేశ ప్రజల కళ్లకు కట్టేలా తెలంగాణ శకటాన్ని సిద్ధం చేస్తున్నట్టు కనిపిస్తోంది. శకటంలో నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గళమెత్తిన పోరాట యోధులైన కొమరం భీం, రాంజీ గోండు, చాకలి ఐలమ్మ విగ్రహాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఢిల్లీలో రానున్న రెండేళ్ల పాటు తెలంగాణ రాష్ట్ర శకటం ప్రదర్శన ఉండనుంది

రానున్న నెలల్లో తెలుగు ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురు చూసే సినిమాలు చాలానే వున్నాయి. రామ్ పోతినేని, పూరి జగన్ కాంబినేషన్ లో వస్తున్న 'డబుల్ ఇస్మార్ట్', ఎన్టీఆర్, కొరటాల శివ చేతులు కలిపిన 'దేవర' పార్టు వన్, అల్లు అర్జున్ తో దర్శకుడు సుకుమార్ చేస్తున్న 'పుష్ప 2' ఇంకా ప్రభాస్ నటించిన 'కల్కి 2898 ఏడి'. ఇందులో కొంచెం బడ్జెట్ ఎక్కువ వున్న సినిమాలు వున్నాయి, సీక్వెల్స్ వున్నాయి. పైన చెప్పిన సినిమాలు అన్నీ విడుదల తేదీలు అధికారికంగా ప్రకటించారు, ఇంకా రామ్ చరణ్, శంకర్ కాంబినేషన్ లో వస్తున్న 'గేమ్ చెంజర్' విడుదల తేదీ ప్రకటించలేదు కానీ ఆ సినిమా కూడా ఈ సంవత్సరమే విడుదలవుతుంది. అయితే ఇప్పుడు తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలన్నీ విడుదల తేదీలు ప్రకటించినా ఈ సినిమాలన్నీ వాయిదా పడే అవకాశం వుందని అంటున్నారు. పూరి జగన్, రామ్ పోతినేని సినిమా ఇంకా షూటింగ్ చెయ్యాల్సి ఉందని, అదీ కాకుండా ఆ సినిమాకి కొంచెం ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురయ్యాయని వార్తలు వస్తున్నాయి.



ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్ గా నటిస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఓటిటి, శాటిలైట్ హక్కులు ఇంతకు ముందులా పోవటం లేదని, అది కూడా ఒక కారణం అని అంటున్నారు. అందుకని ఈ సినిమా మార్చి నుండి వేసవి సెలవుల్లో విడుదల ఉండొచ్చు అని అంటున్నారు. దీనిమీద ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. ఇక ఎన్టీఆర్, కొరటాల శివ సినిమా 'దేవర' కూడా చాలా షూటింగ్ ఉందని, ఈ సినిమాకి ముఖ్యంగా కంప్యూటర్ గ్రాఫిక్స్ పని చాలా ఉందని అందుకని ఈ సినిమా అనుకున్న తేదీకి రాకపోవచ్చు అని అంటున్నారు. ఈమధ్యనే ఇందులో విలన్ గా నటిస్తున్న బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ గాయాలు పాలై ఆసుపత్రిలో చేరారు. అతను కోలుకొని మళ్ళీ సెట్స్ కి రావటానికి కొంచెం టైము పడుతుంది అని, అప్పుడు షూటింగ్ లో డిలే ఉండొచ్చు, అందుకని సినిమా విడుదల వాయిదా



వేయడానికి అవకాశం ఉందని అంటున్నారు. ఇక ప్రభాస్, నాగ్ అశ్విన్ ప్రతిష్ఠాత్మకంగా చేస్తున్న 'కల్కి 2898 ఏడి' అనే సినిమా కూడా ఇంకా చాలా గ్రాఫిక్ పని వుంది, షూటింగ్ కూడా కొంచెం చెయ్యాల్సి వుంది అని వార్తలు వస్తున్నాయి. అందుకని ఈ సినిమా కూడా అనుకున్న తేదీకి కాకుండా వాయిదా పడే అవకాశం వుంది అని అంటున్నారు. ఇది పాన్ ఇండియన్ సినిమాగా విడుదల అవుతుంది కాబట్టి, ఈ సినిమాకి హిందీ సినిమాలు ఏమీ పోటీ లేకుండా వున్న తేదీని చూసి విడుదల చేస్తారు అని అంటున్నారు. ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకోన్, దిశా పటాని, దుల్కర్ సల్మాన్ లాంటి చాలామంది స్టార్స్ నటిస్తున్నారు. ఇంకా రానా దగ్గుబాటి కూడా వున్నారు అని అంటున్నారు. షూటింగ్ కూడా చెయ్యాల్సింది ఉందని అందుకని ఈ సినిమా వాయిదా పడే అవకాశం వుంది అని అంటున్నారు. ఇక 'పుష్ప 2' షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. దర్శకుడు సుకుమార్ తాను అనుకున్న అవుట్ ఫుట్ సరిగా వచ్చేవరకు తీస్తాడు. విడుదల తేదీ ప్రకటిం చేసాం కదా అని తొందరగా తీసే స్వభావం కాదు అతనిది. ఇంకా చాలా షూటింగ్ చెయ్యాల్సి వుందని అంటున్నారు. సినిమా మొత్తానికి హైలైట్ గా ఉండబోతున్న గంగమ్మ జాతర పాట ఒక్కటే సుమారు ఒక నెల రోజుల పాటు చిత్రీకరించారని తెలిసింది. అదీ కాకుండా నీళ్లలో ఒక పోరాట సన్నివేశం ఉందని, దానికి హోమ్ వర్క్ చెయ్యడమే నెల రోజులు అయిందని, దానికి యాక్షన్ కొరియోగ్రాఫర్ పీటర్ హెయిన్స్ నేతృత్వంలో చేశారు అని తెలుస్తోంది. ఇప్పుడు ఆ పోరాట సన్నివేశం చిత్రీకరించాల్సి వుంది. ఇక ఈ సినిమాలో కేశవ పాత్ర చేసిన జగదీశ్ అరెస్టవటంతో అతనితో చెయ్యాల్సిన సన్నివేశాలు డిలే అయ్యాయని కూడా తెలిసింది. అతను బయటకి వచ్చాడు, అతని మీద సన్నివేశాలు తీయాల్సి ఉందని అంటున్నారు. రష్మిక మందన్న ఇంకా పూర్తిగా ఈ సినిమా షూటింగ్ లో పాల్గొనలేదని, ఆమె మీద చిత్రీకరించాల్సింది చాలా ఉందని అంటున్నారు. అలాగే పాటలు కూడా చిత్రీకరించాలి. అందుకని అనుకున్న విధంగా ఆగస్టు 15కి రాలేరని పరిశ్రమలో టాక్ నడుస్తోంది. ఇలా అన్ని సినిమాలు విడుదల తేదీల్లో మార్పులు ఉండొచ్చు అని పరిశ్రమలో కొన్ని రోజుల నుండి చర్చ జరుగుతోంది. అలాగే సామజిక మాధ్యమాల్లో కూడా ఈ సినిమాలు విడుదల తేదీలు గురించి చాలా చర్చ వైరల్ అవుతోంది.

# డిఫరెంట్ గా అంబాజీ పేట మ్యారేజ్ బ్యాండ్

చిన్న చిన్న పాత్రలతో కమెడియన్ గా మొదలెట్టి ఇప్పుడు కథానాయకుడిగా కూడా సినిమాలు చేస్తున్న సుహాస్ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' అనే నూతన చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. దీనికి నూతన దర్శకుడు దుష్యంత్ కటికనేని దర్శకుడు. తాజాగా ఈ చిత్రం ట్రైలర్ విడుదలైంది, ఇందులో కామెడీ, చిన్న క్రైమ్, వూర్లో వుండే చిన్న చిన్న గొడవలు కలగలిపి ఒక కథగా మలిచినట్టుగా తెలుస్తోంది. సెలూన్ షాపు నడిపే సుహాస్ ఆ వూర్లో ఏమి జరిగినా అన్నిటిని తనమీదే వేసుకొని ఎలా చిక్కుల్లో పడ్డాడు, వాటినుంచి ఎలా బయటపడ్డాడు అనే ఇతివృత్తంగా ఈ ట్రైలర్ చూస్తుంటే కనపడుతోంది. ఇంతకు ముందు సుహాస్ 'కలర్ ఫోటో' అనే చిత్రంలో కథానాయకుడిగా నటించి మంచి పేరు తెచ్చుకున్నాడు, జాతీయ అవార్డు కూడా వచ్చింది ఆ సినిమాకి. ఆ తరువాత 'రైటర్ పద్మభూషణ్', 'మను చరిత్ర' అనే రెండు సినిమాలో నటించాడు. ఇప్పుడు ఈ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' తో ఫిబ్రవరి 2న వస్తున్నాడు. బన్నీవాస్, వెంకటేష్ మహా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు, నిర్మాత ధీరజ్ మొగిలినేని. సుహాస్ సరసన శివాని నగరం అనే అమ్మాయి కథానాయికగా చేస్తుండగా, గోపరాజు రమణ ఇంకో ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. కొత్త నటులకి ఈ సినిమా ద్వారా అవకాశం కలిపించినట్టుగా కనపడుతోంది.




# సోహెల్..బూట్ కట్ బాలరాజు



బిగ్ బాస్ ఫేమ్ సోహెల్ ఇప్పుడు వరస సినిమాలతో బిజీగా వున్నారు. ఇంతకు ముందు 'మిస్టర్ ప్రగ్నెంట్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సోహెల్, ఆ సినిమాతో తన ప్రతిభని చూపించాడు. అటు క్రిటిక్స్, ఇటు ప్రేక్షకులు ఆ చిత్రాన్ని ఎంతో మెచ్చుకున్నారు. ఇప్పుడు 'బూట్ కట్ బాలరాజు' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు సోహెల్. ఈ సినిమా ట్రైలర్ విడుదలైంది. ఈ ట్రైలర్ విడుదల వేడుకలో సోహెల్ బాగా ఎమోషనల్ అయ్యాడు. సినిమాలు, వెబ్ సిరీస్, రియాలిటీ షో, షార్ట్ ఫిలిం ఇలా ఏది చేసినా గుర్తింపు కోసం చేస్తాం, బతకడానికి చేస్తాం. 'నేను పరిశ్రమలో అడుగుపెట్టినప్పుడు ఓ షార్ట్ ఫిలిం లో నటించాను. తరువాత 'కొత్త బంగారు లోకం' సినిమాలో చిన్న పాత్ర చేసాను, అలా చేసుకుంటూ ఈరోజు ఈ స్థాయికి వచ్చాను', అని అన్నాడు సోహెల్. ఇలా తన గురించి చెపుతూ సంక్రాంతి పండగ నాడు ఒక హీరో కి ఫోన్ చేస్తే అతను ఫోన్ లిఫ్ట్ చేసాడు, 'నేను సోహెల్' అనగానే ఫోన్ పెట్టేసాడు అని చెప్పి బాధపడ్డాడు సోహెల్. వాళ్లంతా పెద్ద హీరోలు, కానీ వెంకటేష్ గారికి ఒక మెసేజ్ పెడితే వెంటనే నాకు అల్ ది బెస్ట్ చెప్తూ సమాధానం ఇచ్చారు, వాయిస్ మెసేజ్ కూడా పెట్టారు. నాకు చాలా ఆనందం వేసింది. అందరూ ఒకేలా వుండరు అని, ఒకరికొకరు సహాయం చేసుకోవాలని, తనలాంటి వాళ్ల అడిగినప్పుడు ఒక మాట సాయం చేస్తే చాలు అని సోహెల్ బాధపడుతూ చెప్పాడు. ఈ సినిమాలో సోహెల్ పక్కన మేఘలేఖ కథానాయకురాలిగా నటిస్తోంది. ఇంకా ఇందులో ఇంద్రజ, అనన్య నగెళ్ల, సునీల్, ముక్కు అవినాష్, రోహిణి మున్నగువారు వున్నారు. శ్రీ కోనేటి దర్శకుడు ఈ సినిమాకి, కాగా ఈ సినిమాతో సోహెల్ నిర్మాతగా కూడా మారాడు. భీమ్స్ ఈ సినిమాకి సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఫిబ్రవరి 2 న విడుదలవుతోంది.

# ఫ్యూచర్ ప్రభాస్ కి పూరాణాలకి రిలేషన్!



ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ గా 'కల్కి 2898' భారీ అంచనాల మధ్య తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో భారతదేశం భవిష్యత్ లో ఎలా ఉండబోతుంది? అన్నది చూపించబోతున్నట్లు నాగ్ అశ్విన్ తెలిపాడు. భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా మలుస్తూనే భారత్ భవిష్యత్ ని సైతం చూపించబోతున్నాడు. ప్రభాస్ ని ఎంతో అడ్వాన్స్ డ్ గా తెరపై అవిష్కరిస్తున్నాడు. ఇంతవరకూ ఇలాంటి అటెంప్ట్ ఇండియాలో ఏ దర్శకుడు చేయలేదు. తొలిసారి అతి పెద్ద సాహసానికి నాగ్ అశ్విన్ పూనుకున్నాడు. అందుకు తగ్గట్టే సినిమాపై హైప్ అలాగే క్రియేట్ అవుతుంది. నాగ్ అశ్విన్ అనుకు న్నది అనుకున్నట్లు ఎగ్జిక్యూట్ చేసి ప్రేక్షకుల్ని మెప్పిస్తే! ఇండియాలో గ్రేట్ మేకర్స్ స్థానంలో అతను నెంబర్ వన్ లో ఉంటాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఈ కథ సైన్స్ ఫిక్షన్ తో ముడి పడినా ఇందులోనూ పురాణేతిహాసాల ప్రస్తావన కూడా ఉంటుందని సమాచారం. 'కల్కి' అంటేనే విష్ణువు దశావతరాల్లో ఒకటనే విశ్వాసం ఉంది. అదే పేరుతో రూపొందుతున్న ఈ చిత్రంలో భక్తి కోణం..ఆ నేపథ్యంలో పండే బావోద్వేగాలకు సినిమాలో ఎంతో కీలకంగా ఉంటాయన్నది కొత్త సమా చారం. అంటే సైన్స్ ఫిక్షన్ కి...పురాణాల్ని ఎలా లింక్ చేసి చూపించబోతున్నాడు? అన్నది ఇక్కడ ఆసక్తి కరం. సైన్స్ కి..పురాణానికి అస్సలు పొసగదు. పురాణాల్ని వేటిని శాస్త్రజ్ఞులు నమ్మరు. కానీ సైన్స్ ని పండితులు నమ్ముతారు. మరి అలా పొసగని పురణం..సైన్స్ ని ఎంత కన్విన్సింగ్ గా చెప్పబో తున్నాడు? అన్నది ఇక్కడ ఆసక్తికరం. ఇది అంత తేలికైన పనికాదు. ఎంతో బ్యాలెన్సింగ్..కన్విన్సింగ్ గా చెప్పాల్సిన అంశం. మరి ఆ విషయంలో నాగ్ అశ్విన్ ఎంతవరకూ లిబర్టీ తీసుకున్నాడో చూడాలి.

## నేటి నుండి పీర్ పహాడీ బాబా దర్గా ఉరుసు ఉత్సవాలు

### ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు

కమాన్ పూర్: రామగిరి మండలంలోని బేగంపేట గుట్టపై గల సయ్య దిన బీర్ పహాని బాబా ఉర్సు ఉత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభం కానున్నాయి. గురువారం సాయంత్రం ఫాతిహా కార్యక్రమం నిర్వహించి ప్రారంభిస్తారు. శుక్రవారం రోజున సందన్ శనివారం రోజున ఉరుసు ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ వర్షం ఉత్సవాలకు దర్గాను పూర్తిగా ముస్తాబు చేశారు విద్యుత్ దీపాలతో అలంకరించారు కింది నుండి గుట్ట పై వరకు భక్తుల సౌకర్యార్థం విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. త్రాగునీటి సౌకర్యం కల్పించారు. అలాగే శుక్రవారం రోజున సందల్(గంధం) బేగంపేట కాజీపేట వరంగల్ కాగజ్ నగర్ మంథని తధాల ప్రాంతాల నుండి తీసుకువచ్చి పీర్ పాడి బాబా వారికి సమర్పిస్తారు. కాగా ఈ ఉర్సు ఉత్సవాలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు మహారాష్ట్ర ఉమ్మడి ఆదిలాబాద్ వరంగల్ నుండి భక్తులు హాజరవుతారు. శనివారంతో ఉరుసు ఉత్సవాలు ముగుస్తాయి.

# పెద్దాయన కోసం నయనతారా?



పెద్దాయన కోసం లేడీ సూపర్ స్టార్ ని రంగంలోకి దించుతున్నారా? నయనతార తప్ప మరో భామ అయితే ఆయన మార్కెట్ కి సరితూగడం లేదా? అంటే అవుననే అనిపిస్తుంది. ఇంతకీ ఆ పెద్దాయన ఎవరు? ఏంటా కహానీ అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన 'జైలర్' గతేడాది రిలీజ్ అయిన బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు నమోదు చేసిందో తెలిసిందే. ఏకంగా 600 కోట్ల వసూళ్లతో ఎవ్వరూ ఊహించని విజయాన్ని నమోదు చేసింది. దీంతో ఇప్పుడీ సినిమాకి సీక్వెల్ కూడా రెడీ అవుతుంది. ఇప్పటికే స్టోరీ లాక్ అయింది. అయితే ఇందులో రజనీ కి జోడీగా నయనతారని సెట్ చేస్తున్నారుట. జైలర్ భారీ విజయం సాధించిన నేపథ్యంలో సీక్వెల్ లో నయనతార అయితే సినిమాకి మరింత బజ్ సహా మార్కెట్ పరంగానూ కలిసిసొస్తుందని ఆమెని రంగంలోకి దించుతున్నారుట. అందుకుగాను అమ్మడు భారీగానే పారితోషికం అందుకుంటుందని సమాచారం. తాను రెగ్యులర్ గా సైన్ చేసే సినిమాలకంటే ఈ సినిమాకి అధికంగానే ఛార్జ్ చేసే పనిలో ఉందిట. నయన్ ఒక్కో సినిమాకి 10 కోట్లు తీసుకుంటుంది. కానీ జైలర్ -2 కోసం అంతకు మించి డిమాండ్ చేస్తుందనే ప్రచారం కోలీవుడ్ లో సాగు బతోంది. మరి ఈ ప్రచారంలో నిజమెంతో తెలియాలి. 'జైలర్' రజనీకాంత్ కి జోడీగా రమ్య కృష్ణ నటించింది. అది వృద్ధ పాత్ర కావడంతో రమ్యకృష్ణతో మ్యానేజ్ చేసారు.

ఆ రెండు రోల్స్ కి ఇద్దరు పక్కాగా సరిపో యారు. ఐటం భామగా తమన్నా కాసేపు మెరిపించడంతో తెరంతా గ్లామర్ నిండినట్లు అయింది. కానీ సీక్వెల్ పై మాత్రం అంతకు మించి అంచనాలు ఏర్పడుతున్న నేపథ్యంలో అందుకు తగ్గట్టే క్యాస్టింగ్ ఎంపిక కూడా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే నయనతార-రజనీకా కాంబినేషన్ లో నాలుగు సినిమాలు రిలీజ్ అయిన సంగతి తెలిసిందే.

ప్రెసిడెంట్ పోలీస్ మెడల్‌కి ఎంపికైన

# రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య



రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 25: గణతంత్ర వేడుకలను పురస్కరించుకోని రాజన్న సిరిసిల్ల జిలాల్లో అదనపు ఎస్పీ గా విధులు నిర్వర్తిస్తున్న డి.చంద్రయ్య ని భారత ప్రభుత్వం ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ కి ఎంపిక చేసినట్లుగా గురువారం ఉత్తర్వులు జారీచేసింది. ప్రెసిడెంట్ పోలీస్ మెడల్‌కు అదనపు ఎస్పీ డి.చంద్రయ్య ఎంపికావడంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీకి అభినందనలు తెలియజేశారు. ప్రెసిడెంట్ పోలీస్ మెడల్‌కు ఎంపికైన డి.చంద్రయ్య 1991 సంవత్సరంలో ఎస్ఐగా పోలీస్ శాఖలోచేరి శిక్షణఅనంతరం తొలి సారిగా కొత్తగూడ పోలీస్ స్టేషన్ వరంగల్ లో ఎస్ఐ గా భాధ్యతలు చేపట్టి, వరంగల్ లో పలు పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహించారు. అనంతరం2007సంవత్సరంలో ఇన్స్పెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించి ఇన్స్పెక్టర్ గా వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలో తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో పని చేసారు. 2017 సంవత్సరంలో డిఎస్పీ గా పదవి బాధ్యతలు స్వీకరించి రామగుండం కమిషనరేట్ లో క్రైమ్ ఏసిపిగా, హన్మకొండ, సైబరాబాద్ లలో ఏసీపీ క్యాడర్ లో ముఖ్య బ్యాధ్యతలు అందించారు. అనంతరం కరీంనగర్ పోలీస్ ట్రేనింగ్ కళాశాలలో పని చేసారు. అదే సమయం లో 2021 సంవత్సరంలో అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించి గత రెండు సంవత్సరాలు గా జిల్లాలో విధులు నిరహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను సేవ పథకం, ఉత్తమ సేవ పథకాలను అందించడం జరుగుతుంది. 34 సంవత్సరాల సుదీర్ఘ సేవలను గుర్తించి భారత ప్రభుత్వం ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ మెడల్ కి గణతంత్ర వేడుకలను పురస్కరించుకోని అదనపు ఎస్పీని ఎంపిక చేసింది.

# మోటర్ సైకిల్ వాహనదారులు హెల్మెట్ ధరించాలి

## సిద్దిపేట పోలీస్ కమిషనర్ బి. అనురాధ




సిద్దిపేట యదార్థవాది ప్రతినిధి, జనవరి 25: రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాలు పేకాట, జూదం, తదితర వాటిపై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని,అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రత్యేక నిఘా, సైబర్ నేరాల గురించి, మహిళల రక్షణ చట్టాల గురించి, సామాజిక రుక్మతల గురించి గ్రామాలలో, పట్టణాలలో స్కూళ్లలో, కళాశాలలో పోలీస్ కళాబృందం, షీటీమ్స్, ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుంది. అదేవిధంగాపిడిఎస్ రైస్, ఇసుక అక్రమరవాణా, పై ప్రత్యేక నిఘా,రోడ్డు ప్రమాదాలకు కారణం అతివేగం, అజాగ్రత్త, మద్యం సేవించి వాహనాలు నడపడం, నిద్రలేమితనముతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయి. జిల్లా పరిధిలో ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టడం జరుగుతుంది.మానవ తప్పిదాలు, తదితర కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతూ మృత్యువాత పడుతుండడం భాధాకరమన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధలను పాటించేలా చూడాలని అధికారులు కూడా బ్లాక్ స్పాట్ లుగా గుర్తించిన ప్రాంతాలలో రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్ , సూచిక బోర్డులు, బ్లింకర్స్ , సైన్ బోర్డ్స్ వంటివి ఏర్పాటు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. హైవేపై ప్రమాదాలు జరిగినప్పుడు సమయానికి అంబులెన్స్ అందుబాటులో ఉండాలని, ప్రమాదానికి గురైన వారిని ఏ విధంగా ఆసుపత్రికి చేర్చాలన్న విషయమై 108 సిబ్బంది యొక్క సేవలు వినియోగించుకోవాలన్నారు.రోడ్డు భద్రతా ప్రమాదాల నివారణ గ్రామాలలో ఉన్న రోడ్డు భద్రతా కమిటీలు వాలంటీర్లతో ప్రజలకు, విద్యార్థులకు రవాణా ఆర్టీఓ అధికారులతో కలసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

# కాంగ్రెస్ రాజ్యమా.. ఖాకీల రాజ్యమా ?

అక్రమ కేసులు పెడితే సహించేదే లేదు..

బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ఓర్వలేక కార్యకర్తలపై అక్రమ కేసులు..

బీఆర్ఎస్ హయాంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలను పువ్వుల్లో పెట్టుకొని చూసుకున్నాం..

జగిత్యాల జైలులో ఉన్న బీఆర్ఎస్ సర్పంచ్ ను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత..



జగిత్యాల యదార్థవాది ప్రతినిది: రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ రాజ్యమా లేదా ఖాకీల రాజ్యమా అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తమ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి వేధిస్తే సహించేదే లేదని, చూస్తూ ఊరుకోబోమని కాంగ్రెస్ పార్టీ పెట్టిన అక్రమ కేసులు ఎదుర్కొంటు అరెస్టయ్యి జగిత్యాల సబ్ జైలులో ఉన్న బీఆర్ఎస్ నేత, హబ్సీపూర్ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డిని గురువారం నాడు ఎమ్మెల్సీ కవిత పరామర్శించారు. ఎమ్మెల్సీ కవిత గారి వెంట మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్, కల్వకుంట్ల సంజయ్ కుమార్ ఉన్నారు. అనంతరం ఎమ్మెల్సీ మీడియాతో మాట్లాడుతూ అధికారం మారగానే సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డిని కక్షపూరితంగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అక్రమంగా సంబంధం లేని కేసులో ఇరికించి అరెస్టు చేయించి జైలులో పెట్టించారని తెలిపారు. గతంలో ఎప్పుడు జరగనంత బీఅర్ఎస్ పార్టీ, కేసీఆర్ హయాంలో జగిత్యాల ప్రాంతం అభివృద్ధి చెందిందని, దాన్ని ఓర్వలేక తమ పార్టీ సర్పంచ్ ను జైలులో వేయడం దారుణమని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కక్షపూరిత వైఖరితో తమ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టించడాన్ని చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. చట్టపరంగానే కాకుండా వీధుల్లో, ప్రజాక్షేత్రంలో తాము ఎదుర్కొంటామని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో ప్రజలను పువ్వుల్లో పెట్టుకొని చూసుకున్నామని, ఏ పార్టీ కార్యకర్తలపై అయినా తాము రాజకీయంగా పోరాటం చేశాము తప్పా చట్టాన్ని, పోలీసులను వాడుకొని ఇలా కక్షపూరితంగా వ్యవహరించలేదని గుర్తు చేశారు. ఇది కాంగ్రెస్ రాజ్యమా ఖాకీల రాజ్యమా అన్నట్లు రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితి ఉన్నదని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ పార్టీ కక్షపూరిత వైఖరిని ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. ఇటువంటి వైఖరి ఎక్కువ రోజులు నిలబడదని, ప్రజలు తిరగబడుతారని స్పష్టం చేశారు. అమలు సాధ్యంకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలు కోసం పనిచేస్తూ హామీల అమలుకు ప్రయత్నం చేయాలని సూచించారు. యూనివర్సిటీలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థినులను మహిళా పోలీసులు జుట్టుపట్టి లాగి పడగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో గతంలో ఎప్పుడూ పోలీసులు ఈ రకంగా వ్యవహరించలేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త ఒరవడి ప్రారంభమైందని, ఇలాంటి అధికారం పోలీసులకు ఇచ్చి ఇది కాంగ్రెస్ రాజ్యమా లేదా ఖాకీల రాజ్యమా అన్నట్లు చేస్తున్నారని, దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించారు. ఉద్యమాలు, పోరాటాలు చేసి వచ్చిన బీఆర్ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఇదే ఖాకీల మీద, కాంగ్రెస్ పార్టీ మీద ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాము కాబట్టి అదే స్ఫూర్తితో ముందుకెళ్దామని అన్నారు. అంతిమంగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

హామీల అమలులో

# సంకల్ప లోపం



## గోదాముల్లో ధాన్యం మగ్గుతున్నా పట్టింపేది మేలు చేయని మోడీ తరహా రాజకీయాలు

న్యూఢిల్లీ, : మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత ఈ ఆరేళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేసే సంకల్పం లోపించింది. ప్రధానంగా ధరల పెరగుదల విషయంలో పట్టింపు లేకుండా పోయాయి. అహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా వాటికి ధరలు దక్కడం లేదు. గోదాముల్లో ధాన్యం మగ్గుతున్నా బయటకు రావడం లేదు. అలాగే దిగుమతులు కూడా తగ్గడం లేదు.కాంగ్రెస్ తరహా రాజకీయాలు చేస్తున్నారే తప్ప అదర్శ రాజకీయాలకు పెట్టింది పేరయిన బిజెపి ఇప్పుడా ముసుగు నుంచి బయటపడింది. ఇటీవలి పరిణామాలు కుటిల రాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. బిజెపి లాంటి పార్టీ ఇలాంటి రాజకీయాలు చేయడం వల్ల సహజంగానే దానికున్ని ఇమేజ్ కాస్తా కరిగిపోయేలా చేసింది. ఇటీవల గుజరాత్‌లో చోటుచేసుకున్న పరిణామాల వల్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్ఠ మసకబారినా, ప్రధానంగా బిజెపికి రాజకీయాలకు చెరగని మచ్చని తెచ్చి పెట్టాయి. పాలన ఎలా ఉన్నా అవినీతి రహితంగా సాగుతుందన్న పేరు వచ్చింది. అయితే అమాత్యుల విషయంలో మాత్రం అలాంటి అపప్రథ ఉండనే ఉంది. అవినీతి లేకున్నా అక్రమ రాజకీయాలు సాగుతూనే ఉన్నాయి. ఈ నాలుగేళ్లూ అవినీతి మరక అంటకుండా మోదీ దేశాన్ని పాలించారన్న ప్రశంసలు ఉన్నాయి. అయితే కాంగ్రెస్ తరహా రాజకీయాలకు పెద్ద ఎత్తున తెరతీసారు. గత నాలుగేళ్లుగా తనవైపు వేలెత్తి చూపే అవకాశం లేకుండా మోదీ జాగ్రత్తగా వ్యవహరించారు. తన వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకునేలా చేసుకున్నారు. అయితే పాలనలో మాత్రం అంతగా దూసుకుని పోవడం లేదు. ప్రధానంగా నోట్లరద్దు, జివిస్టీతో ప్రజలకున్న ఆశలు అడియాశ లయ్యాయి. అమిత్‌షా, మోదీ ద్వయం తమ కనుసన్నల్లో పార్టీ వ్యవహారాలను నడుపుతున్నారు. కాంగ్రెస్ విముక్త భారత్ లక్ష్యంగా చేస్తున్న రాజకీయాలు ఒక్కోసారి వెగటుగా ఉంటాయనడానికి ఇటీవలి పరిణామాలు ఉదాహరణగా చెప్పుకోవాలి. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసే క్రమంలో చేస్తున్న పనులన్నీ దేశహితం కోసమేనని సరిపెట్టుకోలేం. అలాగే గతంలో మీరు చేయలేదా అని ఎదురుదాడి చేయడం ఇటీవల అలవాటయ్యింది. మిగతా నాయకులకు, మిగతా పార్టీలకు, భారతీయ జనతా పార్టీకి చెందిన మోదీ,షాలకు కూడా తేడా లేదని ప్రజలు గుర్తించారు. ఈ క్రమంలోనే తప్పటడుగులు వేస్తున్నారు. దేశమంతటా అన్ని రాష్ట్రాలలో భారతీయ జనతాపార్టీ పతాకం రెపరెపలాడా లన్నది ఈ ఇరువురి నాయకుల కోరిక! ఈ కారణంగానే ఇప్పుడు దక్షిణాదిపై దృష్టిపెట్టారు. తమిళనాడులో పళనిస్వామి ప్రభుత్వాన్ని బుట్టలో వేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీతి వాక్యాలు వల్లె వేస్తోంది గానీ దేశ రాజకీయాలు ఇవ్వాళ ఇంతలా భ్రష్టుపట్టిపోవడానికి ఆ పార్టీనే ప్రధాన కారణం. గతంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కూడా అనేక అడ్డదారులు తొక్కింది.

రాష్ట్రాలలో అధికారం నిలబెట్టుకోవడం కోసం లేదా అధికారంలో ఉన్న ఇతర పార్టీల ప్రభుత్వాలను కూల్చడం కోసం కాంగ్రెస్ పార్టీ చేయని అరాచకం లేదు.ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ ఆ తరహా రాజకీయాలనే నడుపుతున్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడంలో గానీ, ప్రభుత్వ ఏజెన్సీలను దుర్వినియోగం చేయడంలో గానీ కాంగ్రెస్ ఎప్పుడూ ముందుండేది. ఇప్పుడు అదే పంథాను బిజెపి అనుసరిస్తోంది.

# జాతీయ ఓటరు దినోత్సవం వేడుకలు

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

– స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ

దేశ భవిష్యత్తు ఓటర్ల చేతిలో ఉంది

యువత పారదర్శకంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు



పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, జనవరి 25: ప్రజాస్వామ్య దేశంలో ఓటు మనకు ఉన్న బలమైన ఆయుధం అని, దీనిని ఎన్నికల సందర్భంగా పారదర్శకంగా వినియోగించు కొని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు.జాతీయ ఓటరు దినోత్సవాన్నిపురస్కరించుకొని భారత ఎన్నికల కమిషన్ సీఈఓ అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,భారతదేశం స్వాతంత్ర్యం సాధించిన తర్వాత అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ భారత ఎన్నికల కమిషన్ ను ఏర్పాటు చేసుకొని, ప్రతి 5 సంవత్సరాలకు ఎన్నికలు నిర్వహించుకుంటున్నామని అన్నారు.ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా 2011 సంవత్సరం నుంచి జాతీయ ఓటర్ దినోత్సవాన్నినిర్వహించుకుంటున్నామని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని తెలిపారు. 2024వ సంవత్సరంలో లోక్ సభ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య పండుగ జరుగుతుందని, ఇందులో అర్హులైన ఓటర్లంతా పాల్గొని ఓటుహక్కును ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా పారదర్శకంగావినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు. మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు.భారత దేశ భవిష్యత్తు ఖచ్చితంగా ఓటరు చేతిలో ఉంటుందని, ఎన్నికల సమయంలో సక్రమంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఓటరుగా మనమంతా బాధ్యతగా వ్యవహరించాలని, ఓటుహక్కువినియోగించుకోవటంలో గర్వపడాలని , సీనియర్ ఓటర్లు ప్రతి ఎన్నికల్లోనూ ఓటు హక్కు వేస్తూ మనకు ఆదర్శంగా ఉన్నారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను అనే స్లోగన్ తో నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, ఈసందర్భంగా ఓటు హక్కు వినియోగం, అవశ్యకత పట్ల వివరించి ఓటు వేయడం అనేది మన బాధ్యత అని తెలియజేశారు.అనంతరం అదనపు కలెక్టర్ జిల్లాలో ఉన్న సినియర్ సిటిజన్ లకు సన్మానం చేశారు. జిల్లాలో నూతనంగా ఓటు హక్కు పొందిన యువత ప్రతి ఎన్నికల్లోనూ ఓటు హక్కు సక్రమ మార్గంలో దేశ భవిష్యత్తు దృష్ట్యా ఉపయోగించాలని సూచిస్తూ ఓటరుగా నమోదు చేసుకున్నందుకు వారిని అదనపు కలెక్టర్ అభినందించి ఓటర్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో సి.హెచ్. మధుమోహన్, జిల్లా అధికారులు, ఎలక్షన్ డి.టి. ప్రవీణ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు తంగళ్ళపల్లి విద్యార్థిని



హుస్నాబాద్ యదార్థవాది ప్రతినిధిసిద్దిపేట జిల్లా : కోహెడ మండలం తంగళ్ళపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని కుమారి సూర హర్షిని ఇటీవల వరంగల్లో జరిగిన 67వ రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి బేస్బాల్ పోటీలకు అండర్ 14 విభాగంలో ఎంపిక కావడం అయి జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు ఛత్తీస్ ఘడ్ లోని కోర్బాలో జరిగే జాతీయస్థాయి బేస్బాల్ పోటీలలో పాల్గొననుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సాంబరాజు పద్మ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పాముగనాగేశ్వరి విద్యార్థినిని అభినందిస్తూ జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైన సూర హర్షిణి శుభాకాంక్షలు తెలిపి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లే జాతీయస్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అండర్–14 విభాగంలో అంతర్జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక కావాలని విద్యార్థిని కి సూచిస్తూ, విద్యార్థికి శిక్షణనిచ్చిన పి.ఈ.టి రాజ్ కుమార్ ని, ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సాంబరాజు పద్మ ను ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కోన శేఖర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సి ఆర్ పి విద్యార్థినీ, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలీసులు అదుపులో శివబాలకృష్ణ

## స్వాధీనం చేసుకున్న ఆస్తుల వివరాలు వెల్లడి

హైదరాబాద్, : ఆదాయానికి మించి ఆస్తుల కేసులో హెచ్ఎండీ మాజీ డైరెక్టర్, రేరా కార్యదర్శి శివబాలకృష్ణను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం బాలకృష్ణ ఇంట్లో సోదాలు నిర్వహించిన ఏసీబీ అధికారులు భారీగా నగదు, విలువైన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో బాలకృష్ణ ఇంట్లో పట్టుబడ్డ ఆస్తుల వివరాలను ఏసీబీ అధికారులు అధికారికంగా ప్రకటించారు. గురువారం ఏబీసీ అధికారులు మీడియాతో మాట్లాడుతూ... బాలకృష్ణ ఆస్తులకు సంబంధించి వివరాలను తెలియజేశారు. బాలకృష్ణ ఇంటితో పాటు 16 ప్రదేశాల్లో సోదాలు చేశామని తెలిపారు. నిందితుడు బాలకృష్ణపై 13 (1) (బీ) , 13(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. బాలకృష్ణ ఇంటితో పాటు, బంధువులు, సహచరుల ఇళ్లల్లో సోదాలు చేశామన్నారు. బాలకృష్ణ ఇంట్లో 99.60 లక్షలు నగదు సీజ్ చేశామమని.. బంగారం 1988 గ్రాములు, సిల్వర్ 6 కేజీలు సీజ్ చేసినట్లు చెప్పారు. 8.26 కోట్లు రూపాయలు విలువైన ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. సీజ్ చేసిన ఆస్తుల విలువ మార్కెట్ వ్యాల్యూలో ఇంకా ఎక్కువ ఉంటుందని తెలిపారు. మిగిలిన బీనామీలపై విచారణ చేయాల్సి ఉందని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.